ఆంధ్రపత్రిక

3/6923

The Andhra Patrika, Madras, } Regd No M. 1118, Vol. 34 No 151 FRIDAY 26th SEPTEMBER 1947 వెల ఒకఅణా { Founder: K. Nageswara Rao

కాందిశీకులను ఇంకా సోదా చేస్తున్నందుకు పాకిస్థాన్‌కు

ఇండియా ప్రభుత్వ ఆక్షేపణ

"పాకిస్థాన్ ఏవిధంగా ఏర్పడిందో ముస్లింలు ఒకసారి ఆలోచించాలి"

పోరాటం సాగించింది ఒక్క కాంగ్రెసే నని ప్రార్థనసభలో గాంధిజీ ఉద్బోధ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24: చట్టవిరుద్ధంగా భారతదేశ ప్రజలు తమలోతాము కలహించుకుంటూవుంటే, తాము సంపాదించుకొన్న స్వాతంత్ర్యమును జీర్ణించుకోలేక పోతున్నారని ఋజువు కాగలదు. అని మహాత్మాగాంధి ప్రార్థనానంతర సభలో ఈరోజు ఉపన్యసించారు.

ఈరోజు ప్రార్థన సమయంలో పాడిన గీతంయొక్క పల్లవి ఈ నాటి భారతదేశ పరిస్థితులను చక్కగా ప్రతిబింబింప జేస్తున్నదన్నారు గాంధీజీ "కట్టనడిసంద్రాన అల్లల్లాడుతున్న నావ నొడ్డకు జేర్చు ప్రభూ," అని ప్రార్థించాడు కవి ఆ పల్లవిలో.

ఈ నాడు ప్రతీకారధ్వనులతో వాతావరణం మారుమ్రోగిపోతున్నది ఢిల్లీలోని హిందువులు, సిక్కులు, ఇక్కడి ముస్లిములు వుండడానికి ఒప్పుకోవటం లేదు తాము పాకిస్థాన్ నుండి తరిమివేయబడి నప్పుడు, ముస్లింలను ఇండియన్ యూనియనులో, అధమం ఢిల్లీలో, ఎందుకు సహించాలి? అని వారు వాదిస్తున్నారు. నేడు కలహానికి కారణభూతమైంది ముస్లింలీగే కదా? "లడకే లేంగే పాకిస్థాన్" అనే నినాదం లేవదీయటంలో ముస్లింలీగ్‌దే తప్పని గాంధీజీ ఒప్పుకుంటారు. అటువంటిదేదీ విజయంపొందదని ఆయనకు తెలుసు. నిజానికి, హింస, బల ప్రయోగంద్వారా దేశమును విభజించుటలో ముస్లింలీగ్ ఎన్నడూ కృతకృత్యత పొందేదికాదు. కాంగ్రెసూ, బ్రిటిషు వారూ అంగీకరించకపోతే ఈనాడు పాకిస్థాన్ వుండేదేకాదు. ముస్లింలు పాకిస్థాన్ పొందారు అది కాదనటానికి ఎవ్వరికీ వీలులేదు కాని వారు స్వరాజ్యం ఏవిధంగా సంపాదించారో, వారొక్కక్షణం ఆలోచించుకోవాలి పోరాటం సాగించింది కాంగ్రెస్ ఒక్కటే, దానికి ఆయుధం దౌర్జన్యరహిత ప్రతిఘటనయే బ్రిటిషు వారు ఈ ప్రతిఘటనకు లొంగిపోయి, తెల్లదొరలుగారు పాకిస్థాన్ కాదంటే, ఈనాడు స్వరాజ్యమే లేదు భారతదేశంలో రెండు ప్రభుత్వాలు ఏర్పడినవి ఏదైనా విషయంలోనైతే, ఆ రెండు ప్రభుత్వాలు తమలో తాము కలహించుకొనుటకు అవకాశం యివ్వవలసిన బాధ్యత ప్రజలపై వున్నది. క్షణక్షణమూ పెరిగిపోతున్న దుర్మరణాల సంఖ్య ఎవ్వరికీ

(8-వ పేజీ చూడుడు)

ప్రాక్పశ్చిమ పంజాబులలో శరణార్థుల రైలుబండ్లపై మతోన్మత్తుల రాక్షసచర్యలు

వివిధ ప్రాంతాలలో సంక్షోభస్థితి: మిలిటరీ ప్రతినిధి సమగ్ర సమీక్ష

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24: తూర్పు పంజాబులోనూ, పడమటి పంజాబులోనూ కాందిశీకుల రైలుబండ్లమీద జరిగిన ఎనిమిది ముట్టడులను గురించి ఒక మిలిటరి అధికారి ఈ రోజున తెలియచేసినాడు. దుండగులను నిగ్రహించడములో ఒక మిలిటరీ అధికారియున్నూ, ఒక సిపాయియున్నూ చనిపోయినారు. ఒక మేజరున్నూ, ఒక యన్.సి.ఓ యున్నూ చనిపోయినారు మరి ఇంకా ఆర్గురు సిపాయీలు క్షతగాత్రులయినారు ఉభయ రాష్ట్రాలనుంచి కాందిశీకుల రాకపోకలు సాగుతూనే ఉన్నవి

కాందిశీకులతో బయలుదేరుతున్న రైలుబండ్లనూ ట్రక్కులనూ యింకా యితర బండ్లనూ తిరిగి సోదాచూస్తూఉన్నట్లుగా లాహోరునుంచి వర్తమానము వచ్చింది ఇందుకు ఇండియా ప్రభుత్వము వారు తమ అసమ్మతిని తెలియచేసినారు ఈ సోదాలు అతి పకడు బందీగానూ ఒక పద్ధతిలోనూ జరుగుతున్నవని తెలుస్తూ ఉంది

రైలుబండ్లముట్టడులు ఈ విధముగా జరిగినవి

(1) సెప్టెంబరు 18 వ తేది ఉదయము 10 గంటల 45 నిమిషాలకు నిజాముద్దీన్ రైలుస్టేషనునుంచి బయలుదేరిన కాందిశీకుల ప్రత్యేకపు రైలుబండిని లాఢోవాలాలో దుండగులు ముట్టడించినారు ఆ రైలుబండిలో కాపలాగా వస్తూ ఉన్న ఒక మేజరున్నూ ముగ్గురు సిపాయీలున్నూ గాయాలు అయినవి సెప్టెంబరు 20 వ తేది రాత్రి 8 గంటల 17 నిమిషాలకు ఆ రైలుబండి అటారి రైలుస్టేషన్ చేరింది (2) సెప్టెంబరు 19 వ తేదీన ఢిల్లీ నుంచి, ఉదయము 11 గం 35 నిమిషాలకు బయలుదేరిన ప్రత్యేకపు రైలుబండిమీద గాజపురకద్దనూ సర్హిందుకద్దనూ తుపాకులు ప్రేల్చినారు రైలుబండిలో కాపలాకు గాను వెళుతున్న మిలిటరివారున్నూ తిరిగి తుపాకులు కాల్చినారు ప్రమాదములు జరగలేదు ఈ రైలుబండి సెప్టెంబరు 20 వ తేదీన సాయంత్రము ఆరుగంటలన్నరకు అటారిరైలుస్టేషన్ చేరింది (3) సెప్టెంబరు 19 వ తేది మధ్యాహ్నం ఒంటిగంటా ఇరవై నిమిషాలకు ఢిల్లీ నుంచి బయలుదేరి వెళ్లిన ప్రత్యేకపు రైలుబండి బియాస్ వంతెన దగ్గర ఆగి ఇంజన్ నీళ్లు తీసుకొని దానికి రైలుబండిని వదిలిపెట్టి ముందుకుపోగా రైలుబండిమీద దుండగులు తుపాకులు ప్రేల్చినారు. రైలుబండిలో కాపలా వెళుతున్న ఒక సిపాయి చనిపోయినాడు. మరి ఇద్దరు సిపాయీలు క్షతగాత్రులయినారు. ఈ రైలుబండి లాహోరు రాత్రి తొమ్మిది యాభై నిమిషాలకు చేరింది. (4) వ ప్రత్యేకపు రైలుబండి సెప్టెంబరు 20 వ తేదీన ఉదయము పదకొండు గంటలకు ఢిల్లీనుంచి బయలు

3వ పేజీ చూడుడు

భారతదేశమునకు ఆహారనావలు

బొంబాయి, సెప్టెంబరు 23 సెప్టెంబరు 12 తేది మొదలు 14 ఆహారనావలు 85 వేల టన్నుల గోధుమ, గోధుమపిండి, మైలో విత్తనముతో బొంబాయి వచ్చినవి నాల్గు నావలనుండి ఆహారపదార్థములను దించిరి నేడు ఎనిమిది నావలనుండి దించుచున్నారు.

లీగుకు సంపూర్ణ విరుద్ధమైన ముస్లిం రాజకీయసంస్థ

స్థాపనకు వివిధరాష్ట్ర మహమ్మదీయుల కృషి

సూరట్, సెప్టెంబరు 24: ముస్లిమ్ సంఘముయొక్క న్యాయసమ్మతమగు హక్కులను రక్షించుట, ఇండియన్ యూనియను యెడల సంపూర్ణమగు భక్తి ప్రపత్తులు చూపునట్టియు, ముస్లిమ్‌లీగ్ ఆశయములకు సంపూర్ణముగా భిన్నమైనట్టియు ఒక రాజకీయ పక్షమును స్థాపింప సంయుక్తరాష్ట్రములు మధ్యరాష్ట్రములు బీహారు, గుజరాత్ ముస్లిమ్ నాయకులు, పంది వలుకుబడి కలవారు. తీవ్రముగా ఆలోచించుచున్నట్లు ముస్లిము వర్గముల ద్వారా తెలియుచున్నది. త్వరలో ఢిల్లీలో గాని, లక్నోలోగాని ఒకసభ జరుగు అవకాశము కలదు. ఈసభ చర్చలలో జాతీయవాదులగు మహమ్మదీయులు ప్రముఖపాత్ర వహించెదరని అనుకొనుచున్నారు. (గ్లోబ్)

జునాఘడ్ వల్ల కథియవార్ అంతటకూ ఉపద్రవం

నవనగర్ జామ్‌సాహెబుకు మహాత్ముని సలహా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24: నవనగర్ జామ్‌సాహెబు నేడు మహాత్ముని దర్శించి ఆయనతో అరగంటసేపు మాట్లాడెను. జునాఘడ్ పాకిస్థానులో చేరటవల్ల కథియవార్ సంస్థానము లెదుర్కొనవలసి వచ్చిన పరిస్థితిని జామ్‌సాహెబు మహాత్మునికి నివేదించెనని తెలియుచున్నది.

జునాఘడ్ వల్ల కలుగగల ఉపద్రవమును వారింపగోరే యెడల కథియవారునందలి సంస్థానములన్నియు ఒక్కటిగనై ఏకము కావలెనని, ప్రజల సలహా, సహాయం పొందవలెనని గాంధిమహాత్ముడు జామ్‌సాహెబుకు సలహాయిచ్చెనని తెలియుచున్నది.

'తాత్కాలిక ప్రభుత్వం'

బొంబాయి, సెప్టెంబరు 24: జునాఘడ్ సంస్థానప్రజల విశ్వాసమును, తోడ్పాటును మారగొన్న 'తాత్కాలిక ప్రభుత్వము'నొకదానిని స్థాపించు నిర్ణయమును బొంబాయిలో నివసించుచున్న జునాఘడ్ సంస్థానపౌరులు గావించిరి. నిన్న ఇచ్చట జరిగిన సంస్థానప్రజామండలి సర్వసభ్య సమావేశములో కార్యక్రమమును నిర్ణయించుటకు శ్రీ జేవార్, శామల్‌దాస్ గాంధి, బల్వంత్‌రాయ్ మెహతా మున్నగు పదిమందితోకూడిన సంఘం ఏర్పరుపబడెను. తాత్కాలికప్రభుత్వ సభ్యుల పేర్లను దరిమిలాను ప్రకటించెదరని తెలియుచున్నది. అ. ప్రె.

దివాన్ సమాధానం

జునాఘడ్, సెప్టెంబరు 23: "జునాఘడ్ కథియవారుకు ఉపద్రవకారియగునని జాంసాహెబు వెలిబుచ్చిన భయము కేవలము భ్రమ. నిజవిషయములను గ్రహింపక పోవుటవల్ల జామ్ సాహెబుగారు భయమందుచున్నారు" అని నవనగర్ జాంసాహెబుగారి ప్రకటనకు సమాధానమొసగుచు జునాఘడ్ దివాను సర్ షానవాజ్ భుట్టోగారు చెప్పుచున్నారు. అనేక శతాబ్దముల నుండి జునాఘడ్ కథియవార్‌లో మహమ్మదీయ సంస్థానముగా అభ్యున్నతిగాంచెనని దివాను చెప్పుచు ఇరిచర సంస్థాన ములవారు యిదివరకుమాదిరిగానే స్నేహభావమును మెలంగినయెడల తక్కిన కథియవారుకు ఉపద్రవమేమియు నుండదని, జునాఘడ్ అందరితోను మిత్రభావమును నెరపదలచుచున్నదని ఆయన చెప్పుచున్నాడు. రైల్లు తప్ప తక్కిన రాకపోకమార్గములను అరికట్టు బెదరింపును అమలులో పెట్టుచుండుట శోచనీయమని పాకిస్థాను, ఇండియను యూనియనుల మధ్యగల యథాతథపు ఒడంబడికలకిది విరుద్ధమని ఆయన చెప్పుచు యితర రాకపోకల మార్గములను నేర్పరుచ తాము ప్రయత్నించుచున్నారని ప్రాప్య దృష్టితో యిచ్చిన ఈసలహావల్ల ఇండియన్ యూనియనుకు తప్పవారి తొక్కదని తాను విశ్వసించుచున్నారని దివాను చెప్పుచున్నాడు.

"జునాఘడ్ పరిసరముననున్న పోలీస్ స్టేషన్లకు సైనికులను పంపుట ఆ ప్రాంతములను రక్షించు ఉద్దేశ్యము కొరకుట్లు కనిపించుచున్నది. ఎందువల్ల ననగా వాని స్వాతంత్ర్యం భంగపరచు నుద్దేశ్యము లేశమాత్రమైనను జునాఘడ్ కనబరచియుండలేదు. సార్వభౌమాధికారము రద్దయిన పిమ్మట ఆవి విడిపోవుటాన్నికు భంగము కలుగజేయు ఉద్దేశ్యము గూడ జునాఘడ్ కనబరచియుండలేదు. భారత యూనియనులో చేరకుండా నుండగోరు సంస్థానములను బలవంతముగా లొంగదీయు ఉద్దేశ్యముతో ఈ సైనికులను పంపిరని సూచువచ్చిన సమాచారములవలన తెలియుచున్నది. చిన్న సంస్థానములను తమలో చేర్చుటకు భారత ప్రభుత్వ సంస్థానశాఖ వారు 1807 సంll నాటి కర్నల్ వాకరు అవలంబించిన పద్ధతులనే అవలంబించుచున్నారు. అని దివాను చెప్పుచున్నారు.

"వర్గసంక్షోభంవల్ల కాంగ్రెస్ జాతీయతత్వంలో ఎట్టి మార్పురాదు"

కార్యవర్గ సమావేశ తీర్మానం

అల్పసంఖ్యాకులకు సర్వరక్షణలూ వుండగలవని పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24: కాంగ్రెస్ ప్రభుత్వం తన శాయశక్తులా కృషిచేసి, పౌరుల హక్కులకు భంగం వాటిల్లకుండా రక్షిస్తుందని వాగ్దానం చేస్తూ కాంగ్రెసు కార్యవర్గం నేడొక ప్రకటన చేసింది. అధికసంఖ్యాకవర్గంవారు ప్రభుత్వమునకు ఏవిధంగా వినయ విధేయతలు చూపిస్తున్నారో అల్పసంఖ్యాకవర్గంకూడా అదేవిధంగా వినయ విధేయతలు చూపించవలసిన అవసరాన్ని ఈ ప్రకటనలో పునరుద్ఘాటించారు. ఇప్పుడు జరుగుతున్న సంక్షోభంవలన కాంగ్రెస్ జాతీయత్వములో ఏవిధమైన మార్పులు జరుగవనికూడా ఈ ప్రకటనలో తెలియజేయబడింది.

ప్రకటన పూర్తిపాఠం:

"భారతదేశ చరిత్రలో అతిక్లిష్టమైన ఈ సమయములో కార్యవర్గం సమావేశమైనది. స్వతంత్రభారతదేశం ఉద్భవించీ, ఉద్భవించకపూర్వమే. వర్ణనాతీతములైన విషమ ఘటనలలో వేలకొలది నిరపరాధులను ప్రజలకు దుర్మరణము, దురవస్థకలిగి, ఈ దేశపు కీర్తిప్రతిష్ఠలకు కళంకం కలిగింది.

దేశవిభజన కంగీకరిస్తున్న సమయంలో కూడా ముస్లింలీగు ప్రతిపాదిస్తున్న రెండు జాతుల సిద్ధాంతాన్ని కాంగ్రెస్ ఆమోదించలేదు. భారతదేశం విభజితమైన తరువాతకూడా. రెండు అధినివేశములలో, చాలచోట్ల దోపిడీలు, నిప్పంటించటం, నిరపరాధజనసమూహములను హత్యచేయటం జరిగినవి. ఏవర్గంవారు ఈ కృత్యములకు బాధ్యులైనా సరే. వారి కిరాతకచర్యలను. ఈ కార్యవర్గంవారు మాటలలో చెప్పలేనంతగా ఖండిసున్నారు ఈ ఘోరంకిరాతక చర్యల వలన బాధింపబడిన వారందరికీ ఈ కార్యవర్గం తన సాను

3 వ పేజీ చూడుడు

బర్మా మంత్రుల హంతకుల విచారణ

అక్టోబర్ 8 న ప్రారంభం

రంగూన్, సెప్టెంబరు 24. జులై 19వ తేదీన ఆంగ్‌సాన్‌తోపాటు మరి ఆర్గురు బర్మామంత్రులను హత్యచేసినవారి విచారణ ప్రత్యేక న్యాయాధికరి సంఘ సమక్షాన అక్టోబరు 8వ తేదీన ప్రారంభమౌతుంది మాజీ ప్రధాని యూసా మరి తొమ్మండుగురు, ఆంగ్‌సాన్ ప్రభృతులను హత్యచేసినట్లు నేరారోపణ చేయబడింది. బర్మా ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి కుట్రపన్నినట్లు గూడా వారిపై అభియోగం తేబడింది.

రంగూన్ నగర శివార్లలోఉన్న ఇన్‌సేన్ సెంట్రల్‌గోల్ ఆవరణలో అక్టోబరు 8 వ తేదీ బుధవారంనాడు, వీరి విచారణ ప్రారంభమౌతుందని, న్యాయాధికరిసంఘం ప్రకటించింది. ఈ గోల్‌లోనే యూసా మరి ఆర్గురు, నిర్బంధింపబడి ఉన్నారు. మిగతావారు రంగూన్‌లో నిర్బంధితులుగా ఉన్నారు. ఆంగసాన్ ప్రభృతుల హంతకులలో మొట్టమొదటివాడు యూసాయేనని, అడ్వొకేట్ జనరల్ యు. ధున్ ప్రారంభోపన్యాసంలో ఉదహరించాడు.

థిట్ మాంగ్‌సో, యూంగ్ సెన్ యుంగి ఆంగ్-(యూసా మోచిట్‌పార్టీకి చెందిన సైన్యంలో సభ్యులు). వీరు నల్గురు కార్యవర్గం సమావేశమైయున్న భవనంలో ప్రవేశించి ఆంగ్‌సాన్‌ను ఆయన అనుచరులను కాల్చివేశారని అడ్వొకేట్ జనరల్ నేరం ఆరోపించాడు.

మాజీప్రధానియైన యూసా భవనంపై పోలీసులు దాడిచేయగా, యీ నల్గురు నేరస్థులు అక్కడే పట్టుపడ్డారని. యీ విచారణ చాలాకాలం పట్టవచ్చునీ, ప్రభుత్వం తరఫున కనీసం 120 సాక్షులనైనా విచారించవలసి ఉంటుందనీ, అడ్వొకేట్ జనరల్ అన్నాడు

పాకిస్థాన్‌కు సభ్యత్వం

ఐక్యరాజ్యసమితి రాజకీయ సంఘంలో ఏకగ్రీవామోదం

లేక్‌సక్సెస్, సెప్టెంబర్ 24: ఐక్యరాజ్యసమితి రాజకీయ సంఘం, పాకిస్థాన్, యెమెన్ (అరబ్ రాజ్యం) లకు సమితిలో సభ్యత్వాన్ని ఇవ్వవలసినదని ఈవేళ ఏకగ్రీవంగా సిఫార్సు చేసింది రాజకీయసంఘం సమావేశం ప్రారంభంకాగానే అధ్యక్షుడు జోసెఫ్‌బెక్ (లగ్జెంబర్గ్ ప్రతినిధి) ఈ విధంగా ప్రతిపాదించాడు: సంఘం కార్యక్రమానికి ఉపక్రమించే ముందు కొత్త సభ్యులను చేర్చుకునే విషయం ఆలోచించాలి. పాకిస్థాన్, మెమెన్‌లను సాధ్యమైనంత త్వరలో సభ్యులుగా స్వీకరించాలని మాకోరిక."

ఆఫ్ఘనిస్థాన్ ప్రతినిధి ఇనాట్ దానిని ప్రతిఘటిస్తూ పాకిస్థాన్‌కు సాధారణ సభ్యత్వంమాత్రం ఇవ్వవలెననీ, పాకిస్థాన్, మెమెన్‌లకు స్వాగతమిస్తూ తాను ప్రతిపాదించటానికి సిద్ధంగా ఉన్నానని అన్నాడు.

ఆస్ట్రేలియాను బ్రిటన్, ఫిలిప్పైన్స్ ఈజిప్టుల ప్రతినిధులు బలపరచిన తర్వాత ఆర్జెంటినా ప్రతినిధి తనకు ఇండియాపట్ల ప్రతికూలభావ మేమీలేదని అన్నాడు. చివరకు రాజకీయసంఘం పాకిస్థాన్, మెమెన్‌లకు సభ్యత్వం ఇవ్వవలసినదని ఏకగ్రీవంగా సమితికి సిఫార్సు చేసింది. సమితి సమావేశంలో కార్యదర్శి ట్రిగ్వేలీ ముందు వీటి సభ్యత్వాన్ని ప్రతిపాదిస్తాడు. వోట్లు తీసుకున్న మీదట పాకిస్థాన్ ప్రధాని జఫ్రుల్లాఖాన్ సభ్యత్వపత్రంపై సంతకం చేస్తాడు. ఇండియా, బ్రిటనుల ప్రతినిధులు పాకిస్తాన్ను ఆహ్వానిస్తూ ఉపన్యసిస్తారు.

రాజకీయసంఘపు ఎజెండా

ఈతడవ సమావేశంలో ఐక్యరాజ్యసమితి రాజకీయసంఘం అత్యంత ప్రధాన విషయాలను చర్చిస్తుంది. వాటిల్లో కొన్ని ఈక్రిందివి:

(1) బాల్కన్ రాజ్యాల సమస్య (2) శాంతిభద్రతల రక్షణకోసం ఐక్యరాజ్యసమితి తాత్కాలికంగా ఒక ప్రత్యేక సంఘాన్ని నియమించవలసినదని అమెరికా చేసిన ప్రతిపాదన (3) కొరియా స్వాతంత్ర్య సమస్య (4) ఇటలీ సంధి ఒడంబడిక సవరణ (5) దక్షిణాఫ్రికా భారతీయుల సమస్య (6) "వీటో" అధికారపు భవిష్యత్తు.

లంకలో కొత్తప్రభుత్వం

సేనానాయక్‌కి గవర్నర్ ఆహ్వానం

కొలంబో, సెప్టెంబరు 24: [లార్డ్ సోల్‌బరీ రాజ్యాంగ నిర్ణయ సమితివారి శిఫార్సుల ప్రకారం 1946సంll లో మంజూరు చేయబడిన నూతన స్వపరిపాలనా రాజ్యాంగవ్యవస్థ ననుసరించి, సింహళానికి క్రొత్తమంత్రివర్గాన్ని యేర్పాటు చేయవలసిందిగా, సమైక్య జాతీయపక్షు (యునైటెడ్ నేషనలిస్టుపార్టీ) నాయకుడైన డి. యస్. సేనానాయకిని సింహళ గవర్నర్ యీ రోజున ఆదేశించాడు.]

సింహళానికి అధినివేశ ప్రతిపత్తిని కల్పించడంలో, యిది ఒక అంచె. కొలంబోకు 70 మైళ్ల దూరంలో కాండీలో ఉన్న రాజమంటపంనుండి నూతన మంత్రివర్గ నిర్మాణం విషయం ప్రకటితమైంది ఈ సందర్భంలో లాంఛనప్రాయంగా స్పష్టంగా ఉత్సవం జరిగింది. ఈ రాజమంటప సమీపంలోనే 1815 లో బ్రిటిషు జనరల్ సింహళరాజును పదభ్రష్టుని చేశాడు. భక్తి పురస్సరంగా బుద్ధదేవునికి నమస్కరించడానికి తన ప్రభుత్వం సుస్థిరంగా ఉండే నిమిత్తం, మతాచార్యుల ఆశీర్వాదాలను పొందడానికీ, పూర్వపు సింహళరాజుల సంప్రదాయన్ననుసరించి సేనానాయక సమీపమేకంగా నేడు కాండీలోని బౌద్ధదేవాలయాన్ని సందర్శించాడు.

పాకిస్థాన్ శరణార్థి శిబిరాలలో దారుణ పరిస్థితి

తప్పించుకోడానికి ప్రయత్నిస్తున్న వారిని కాల్చిచంపుతున్నారట

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24: "పాకిస్థాన్‌లో ఉన్న హిందూ, సిక్కు శరణార్థుల విషయమై, భారత యూనియన్ ప్రభుత్వం సత్వరచర్య తీసుకొని, పాకిస్థాన్ ప్రభుత్వంతో సంప్రదించకపోయినట్లైతే అక్కడి శరణార్థులకు ఘోర దుర్గతి పట్టవచ్చు" అని నమ్మకమైన ఒక సైనికోద్యోగి నొక్కి చెప్పాడు.

లాహోరు, మాంటుగోమరీ, పెషావర్‌లలో, శరణార్థి శిబిరాలలో అల్పసంఖ్యాకుల పరిస్థితిని తాను స్వయంగా చూచి వచ్చినట్లు, ఒక్కొక్క శరణార్థి శిబిరంలో 4 వేలమందికి తక్కువగాకుండా ఉన్నటు యీయన తెలియజేశాడు.

"గృహావసతికిగాని, నీటి సౌకర్యానికిగాని సరియైన యేర్పాట్లేవీ లేవు. నిర్బంధ శిబిరాలలో పరిస్థితి యెంతకావాలంగా ఉంటుందో, ఈ శిబిరాలలో పరిస్థితికూడా అంత దారుణంగా ఉంది. నాయకుడు ముస్లిం సైన్యాలు, ముస్లిమ్ లీగ్ నేషనల్ గార్డ్సు యీ శిబిరాలకు నిరంతరం కాపలా కాస్తున్నాయి. ఈ శిబిరాలనుంచి తప్పించుకొని పారిపోదలచిన వారిని తరచు కాల్చి చంపుతున్నట్లు గూడా తెలుస్తున్నది." అని యీ సైనికోద్యోగి తెలియజేశాడు. పాకిస్థాన్‌లో తన స్వానుభవాన్ని తెలియజేస్తూ, లాహోరునుండి బయలుదేరి అవడంవారాలంగా, న్యూఢిల్లీకి బయలుదేరి వస్తుండగా, రావల్పిండి వచ్చేసరికి రాకపోకల మార్గాలన్నీ బందైపోయినందున విమానంలో ఢిల్లీ చేరుకోవడం తప్పనిసరియైనదని ఆయన చెప్పాడు. (గ్లోబ్)

గంటల పంచాంగం

సర్వజిత్ సం॥ భాద్ర॥ శు॥ ఏకాదశి 1947 సం॥ సెప్టెం॥ 26 శుక్రవారం శు॥ ఏకాదశి ఘ 7.39 ఉ ప 12.10 వర్జ్యం ప 4.34 ల 6.18 వ.

శు॥ ద్వాదశి సెప్టెం॥ 27 శనివారం శు॥ ద్వాదశి ప 9.25 ధని ప 2.30 వర్జ్యం రా 10.16 ల 12.0 వ.

ఆంధ్రపత్రిక
సర్వజిత్ సం॥ భాద్ర॥ శు॥ ఏకాదశి
శుక్రవారము

మైసూరు సంస్కరణలు

ముహూర్తము చూచి బుధవారము అపరాహ్ణము మైసూరు మహారాజుగారు తమ సంస్థానములో ప్రవేశపెట్టదలచిన రాజ్యాంగ సంస్కరణల స్థూల స్వరూపమును ఒక రాజప్రకటన ద్వారా వెల్లడించెను. భారతదేశమునకు బాధ్యతాయుత ప్రభుత్వమును ప్రసాదించుటే తమ చరమ లక్ష్యమని దాదాపు మూడుదశాబ్దములకు పూర్వము బ్రిటిషు ప్రభుత్వమువారు ప్రకటించియుండిన మార్లే మింటో సంస్కరణలకు మైసూరు సంస్కరణలు అతి సన్నిహితముగ నున్నవి. ఇంచుమించు ఇట్టి రాజ్యాంగ సంస్కరణలతో ప్రజలను సంతృప్తిపరచ ప్రయత్నించి విఫలులై దివాను పదవినుండి సర్ సి. పి. రామస్వామి అయ్యరుగారు వైదొలగవలసివచ్చెను. రామస్వామి అయ్యరుగారు తిరువాన్కూరు సంస్థానమునుండి నిర్గమించుటతో మహారాజుగారు తిరువాన్కూరు రాజ్యాంగ విధానమును తయారు చేయుటకు సార్వజనీన ఓటుపద్ధతిన రాజ్యాంగ పరిషత్తు ఏర్పడవలెనని ప్రకటించిరి. మైసూరు మహారాజావలె అధికారముల పరిమితము చేయుచు ప్రజలకు బాధ్యతాయుత ప్రభుత్వమును నెలకొల్పెదననక ఇంచుమించు కొచిన్ సంస్థానపద్ధతిని తిరువాన్కూరు మహారాజా అనుసరించెను. నిజాం సంస్కరణలకంటే కొంత మెరుగ్గా నున్నప్పటికిని మైసూరు రాజ్యాంగ సంస్కరణలు దేశ కాలపరిస్థితుల కనుగుణముగ లేవు. ఉపోద్ఘాతము ఉదాత్తముగ నున్నది; గాని ఒకటి, రెండు పేరాగ్రాఫులలో వివరించిన యంశములవల్ల బాధ్యతాయుత ప్రభుత్వమివ్వ నిష్టములేక, విధి బలీయమైనందున కొంతవరకు తలఒగ్గ నిశ్చయించుకొనినట్లు స్పష్టమగుచున్నది.

ప్రజలు ఎన్నుకొనినట్టి శాసనసభలను ఏ క్షణములోనైనా, రద్దు చేయుటకు మహారాజుకు అధికారముండును. భారత అనిని దేశములో సంస్థానమునకు ఉండవలసిన సంబంధములపై మహారాజాకే సర్వాధికారము. సైన్యము వారి అధికారమునకు లోబడి యుండును. అవశిష్టాధికారములు, రాజ్యాంగములో ప్రతిష్టంభనమేర్పడిన స్థలము అవసరాధికారములు మహారాజుగారికే ఉండవలెను. న్యాయస్థాన నిర్మాణము, న్యాయమూర్తుల నియామకము పబ్లికు సర్వీసు కమీషను అధ్యక్షుని, సభ్యుల ఏర్పాటు మహారాజా ఉత్తరువుల ప్రకారము జరుగును. సంస్థానాధీశ్వరుల స్వవిషయములలో, వారి ప్రత్యేక హక్కులు మొదలైన విషయములలో ఇతరులకు ప్రమేయము ఉండరాదు. అల్పసంఖ్యా వర్గముల న్యాయమైన హక్కుల రక్షణ పూచీ కూడ మహారాజాదే.

ఇన్ని అధికారములు పోయిన అనంతరము ఏర్పడు మంత్రివర్గస్థాయి ఏవిధముగ నుండునో చెప్ప నవసరములేదు. రెండవ పేరాగ్రాఫులలో ఉదహరించిన పై యంశముల మినహాయించి మిగత అన్ని విషయముల వ్యవహారముల నిర్వహణములో మంత్రులు మహారాజాకు సలహానొసగుచు సహాయపడుచుందురు. మంత్రులు సమష్టిబాధ్యత కలిగి, శాసనసభా విశ్వాసమును పొందియుండవలెను. శాసనసభ విశ్వాసమును కోల్పోయిన మంత్రివర్గము ఉత్తరక్షణము అధికారమునుండి వైదొలగవలెను. మంత్రివర్గనిర్మాణము మహారాజా శాసనసభయందలి వివిధవర్గముల, రాజకీయ పక్షముల నాయకులతో సంప్రతించి నియమించును.

ఈ సంస్కరణలు సంస్థానకాంగ్రెసును ఏ విధముగను సంతృప్తిపరచలేవు. శాసనసభా సభ్యులు అందరు ఎన్నికైనవారు గాదు. ఇంకను నామినేషను పద్ధతిని వీరు వదలలేకుండిరి. క్రిందిశాసనసభకు మాత్రము అన్ని సభ్యత్వములు ఎన్నికపైనే పూర్తికావలెను. మార్లీ మింటో, మాంటుఫర్డు సంస్కరణలను ఏమాత్రము మించని ఈ సంస్కరణలు సంపూర్ణ బాధ్యతాయుత ప్రజాపరిపాలనమును కోరు సంస్థాన కాంగ్రెసు నాయకులకు తృప్తికరముగ నుండగలవని, తత్ఫలితముగ నేడు సంస్థానమున విజృంభించిన ప్రజా ఉద్యమము వ్యాపించిన అశాంతి నమసిపోగలదని ఈ సంస్కరణల సిఫార్సు చేసిన దివానుగారుగాని, సంస్కరణల హర్షించి, ఆమోదించిన మహారాజాగాని భావించియుండిన, వారు ప్రజల మనస్తత్వముల నెరుగక, తమ ప్రజల కోరికల గుర్తింపలేక పోయిరని యే చెప్పవలసియున్నది. బ్రిటిషు ఇండియా ప్రాంతములందలి పరిపాలనా ప్రమాణమునకు సరిసమానముగ సంస్థానములందలి పరిపాలన ఉండవలెనని ఆగస్టు 15 వ తేదీ వరకు బ్రిటిషుప్రభుత్వము, భారతదేశములోని సార్వభౌమ ప్రతినిధి సంస్థానాధీశ్వరుల హెచ్చరించుచు వచ్చెను. కాని అనేక సంస్థానములు పురోగమించుటకు బదులు బ్రిటిషువారు భారతదేశమునుండి నిర్గమించుటతో వెనుకటి స్థితియె తిరిగి ఏర్పడినదని భావించి ఆ నాటి తమస్థాయిని పునరుద్ధరించుకొనుటకు ప్రయత్నించుచుండిరి. నూటయేబది సంవత్సరముల చరిత్రను వీరు నిర్లక్ష్యము చేయ నిశ్చయించిరి. "ఇట్టి" ఉష్ట్రపక్షి విధానము" వలన సంస్థాన స్థాయికే భంగము వాటిల్లవచ్చును.

కేంద్రప్రభుత్వమువారే యూనియన్లో చేరిన, చేరు సంస్థానముల రాజ్యాంగ విధాన స్వరూపమును స్థిరపరచి, ఆ రాజ్యాంగ విధానమును సంస్థానములు అమలుచేయునట్లు చూడవలెను. సమితిలోని వివిధ ప్రాంతములు విభిన్నరీతుల పాలింప బడుటవలన దేశశాంతి సుస్థిరముగ నుండజాలదు. నేడు వివిధ సంస్థానములందలి సంక్షోభమును భారత ప్రభుత్వము గుర్తింపక నుండజాలదు.

"ఇండొనేసియా స్వాతంత్ర్యాన్ని గుర్తించడం అవసరం"

డచ్చి పార్లమెంటులో కమ్యూనిస్టు ప్రతిపాదన

హేగ్, సెప్టెంబర్ 24: ఇండొనేసియా స్వాతంత్ర్యాన్ని గుర్తిస్తూ కొత్త రాజకీయ ఒడంబడికను చేసుకోవలసినదని ఈ శేకర్రాత్రి డచ్చిపార్లమెంటులో కమ్యూనిస్టు పక్షనాయకుడు జనరల్ పాల్ డిగ్రోట్ ప్రతిపాదించాడని ఏఎఫ్ వార్తాసంస్థ ప్రకటించింది. ఈ ప్రతిపాదనలో ఈ కింది అంశాలు వున్నవి:

(1) ఇండొనేసియా స్వాతంత్ర్యాన్ని గుర్తించాలి, (2) డచ్చి సైన్యాలను వెనక్కు పిలిపించాలి, (3) వెంటనే ఎన్నికలను జరపాలి, (4) ఇండొనేసియాలోని డచ్చి కమీషనర్ జనరల్ను రద్దుచేయవలెను, (5) డచ్చి ఫెడరల్ యూనియన్లో స్వతంత్ర ఇండొనేసియా ఒక భాగంగా ఉండి సహకరించాలి. ఈ ప్రతిపాదనలను రేపు వోటుకు పెడతారు.

ఆస్ట్రేలియా ప్రతిపక్ష విమర్శ

లండన్, సెప్టెంబర్ 24: ఇండొనేసియా వివాదాన్ని ఐక్యరాజ్యసమితి భద్రతా సంఘంలో ప్రతిపాదించినందుకు ఆస్ట్రేలియా ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తూ ఆస్ట్రేలియా శాసనసభలో ప్రతికూల పక్షనాయకుడు రాబర్టు మెంజీస్ కాన్‌బెర్రాలోని శాసనసభలో ప్రసంగించాడు.

"ఇండొనేసియా సమస్య డచ్చివారి అంతరంగిక సమస్య. ఇండొనేసియాలోని కమ్యూనిస్టులకు లొంగిపోయి ఆ వివాదాన్ని సమితికి ప్రతిపాదించటం ద్వారా ఆస్ట్రేలియా ప్రభుత్వం తనకు తానే ముప్పు తెచ్చుకుంటున్నది. ఆస్ట్రేలియాను తెల్లవారికే ప్రత్యేకించటానికి మనం అనుసరిస్తున్న విధానాన్నీ, న్యూగినీలోని కరిమవారులపట్ల మనం చూపుతున్న వైఖరినీ, ఎవరైనా తలచుకుంటే, సమితికి ప్రతిపాదించేందుకు దీనివల్ల అవకాశం కలుగుతున్నది.

అంతేకాక ఇండొనేసియాలోని కమ్యూనిస్టు విధానం యొక్క అంతర్భాగం ఆస్ట్రేలియానుంచి తెల్లవారిని తరిమివేయటమే. అసలు పసిఫిక్ ప్రాంతం సంరక్షణకు చేయాలని వారు చూస్తున్నారు! ఇప్పుడు ఆస్ట్రేలియా ఒంటరి అయిపోతుంది." అని మెంజీస్ వాదించాడు.

ఆస్ట్రేలియా ప్రతినిధి

డచ్చి - ఇండొనేసియా వివాదాన్ని పరిష్కరించేందుకు భద్రతాసంఘం నియమించిన మధ్యవర్తి సంఘంలో ఆస్ట్రేలియా ప్రతినిధిగా జస్టిస్ కర్బీని నియమించారు. జస్టిస్ కర్బీ ఆస్ట్రేలియా కామన్వెల్తు ఆర్బిట్రేషన్ కోర్టులో న్యాయమూర్తి, ఈ విషయాన్ని ఆస్ట్రేలియా శాసనసభలో ప్రకటిస్తూ ప్రధాని చిఫ్లీ ఇట్లా అన్నాడు. "మధ్యవర్తి సంఘం సింగపూర్‌లో తక్షణం సమావేశమవుతుందని ఆశిస్తున్నాను. యుద్ధవిరమణ పర్యవేక్షణకు భద్రతా సంఘం నియమించిన సంఘం ఎక్కువ కాలం పనిచేయటం కష్టం"

ఐక్యరాజ్యసమితి ప్రణాళికలోని 39 వ అంశాన్ని అనుసరించి ఇండొనేసియా వ్యవహారాన్ని సమితికి పరిపాలించాలని జూలై 30 వ తేదీన ఆస్ట్రేలియా ప్రకటించింది.

పరిశీలన సంఘం

యుద్ధ విరమణను సరిగా పాటిస్తున్నారో లేదో పరిశీలించేందుకు భద్రతా మండలి నియమించిన పరిశీలన సంఘ పత్యులు రిపబ్లికన్ వావాన్ని విశేందుకు ఒకరోజు జోగ్జకర్తాకు వెళ్లవలెనని నిశ్చయించారు.

తూర్పిండొనేసియా మాజీ ప్రధాని

డచ్చివారు సృష్టించిన తూర్పు ఇండొనేసియా మాజీ ప్రధాని మకేశా ఈ వేళ హాలెండు నుండి బటేవియాకు తిరిగివచ్చాడు. ఇతడే మధ్య భద్రతా మండలిలో ఇండొనేసియా సమస్యలో పాత్ర వహించేందుకు ప్రయత్నించాడుగాని మండలి అంగీకరించలేదు.

ఆస్ట్రేలియా కార్మికుల నిశ్చయం

ఆస్ట్రేలియాలోని అన్ని రేవులలోనూ డచ్చివారికి నిషేధించాలని, ఆస్ట్రేలియన్ కార్మికులు చేసే పనులను డచ్చి నౌకలకు చేయనివ్వకుండా నిషేధించాలని ఆస్ట్రేలియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కౌన్సిల్ తీర్మానించింది. ఇండొనేసియా రిపబ్లికు ప్రభుత్వం ఆస్ట్రేలియా కార్మికులను నిషేధించారు. అవసరమయితే ఇచ్చినదానికి మించి పాటిస్తూ ఆస్ట్రేలియా ఇండొనేసియాకు తప్పకుండా సహాయపడుతుందని యూనియన్ తీర్మానించారు.

డా॥ షరీర్

ఇండొనేసియా మాజీ ప్రధాని డా॥ షరీర్ ఇప్పుడు లండన్లో ఇండియా హైకమీషనర్ కృష్ణమీనన్ అతిథిగా ఉన్నాడు. తన రాకలో అంతర్యం ఏమీ లేదనీ, డచ్చివారు తనతో సంప్రదించేందుకు ప్రతినిధులను ఇక్కడికి పంపుతారన్న వార్త నిరాధారమని ఆయన అన్నాడు. డచ్చి ప్రధానిచేసిన ప్రకటనపై అభిప్రాయం అడగ్గా, ప్రతిపాదనపూర్తి వివరాలు చూడందే చెప్పలేను అన్నాడు.

డా॥ షరీర్ కొద్దికాలంలో ఇండియా సందర్శించనున్నాడు. అతిథిగా ఉంటాడు. తర్వాత ఇండొనేసియాకు వెళ్లి ప్రభుత్వానికి తన పర్యటన నివేదికను సమర్పిస్తాడు.

అమృతసర్ సంఘటన

పాకిస్తాన్ ప్రభుత్వ ఆదిక్షేపణ

కరాచీ, సెప్టెంబరు 24: "ఒక ముస్లిం కాందిశీక రైలుబండిపై సెప్టెంబరు 22 వ తేదీన అమృతసర్ వద్ద దాడిజరిగెను. రెండువందలమంది తప్ప మిగతా వారంతా మరణించడమో, గాయపడడమో జరిగింది. రైలువెంట కాపలాగా వస్తున్న బ్రిటిషు ఉద్యోగి మరణించాడు.

"తిరిగి ఈ ఉత్తరువులు జారీ అయ్యేవరకూ ఆ రూటుపై ఎవ్వరూ ప్రయాణాలు ... పంజాబుకు వెళ్లటకు వీలుగాదని తూర్పు పంజాబు గవర్నరు ఉత్తరువు చేశారు.

"ఈ చిత్రవధను గురించి పాకిస్తాన్ ప్రభుత్వం భారత ప్రభుత్వానికి తీవ్రమైన ఆక్షేపణను తెలియచేసెను. ప్రస్తుతానికి ఢిల్లీనుండి లాహోరుకు వచ్చే, పాకిస్తాన్ కాందిశీక స్పెషల్సు నిలుపుదల చేయబడినట్లు సెప్టెంబరు 23 వ భారత అధినివేశ ప్రధాని ఇచ్చిన హామీవల్ల స్పష్టమౌతున్నది" అని పాకిస్తాన్ ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

ఇండియా ప్రభుత్వానికి పాకిస్తాన్ ప్రభుత్వ తంతి

కరాచీ, సెప్టెంబరు 24: పాకిస్తాన్ ప్రభుత్వము కాలూను సిబ్బందినీ, వారి కాలూను కుటుంబాలను ఇంకా ఇప్పుడు సిమ్లాలో చిక్కుపడిపోయిన ఇతర ముస్లిము కుటుంబాలవారిని వెంటనే సురక్షితముగా పాకిస్తాన్ ప్రభుత్వమునకు పంపించివేయ వలసిందని ఇండియా ప్రభుత్వము వారికి పాకిస్తాన్ ప్రభుత్వము వారు ఒక టెలిగ్రాము పంపించినారు. ముస్లిములను పంపించేటప్పుడు వారికి గట్టి మిలటరీ కాపలాతో సహా పంపించవలసిందని కూడా తెలియజేసినారు.

కోలారు గనుల కార్మికుల సమ్మె

పోలీసు కాల్పులు

బెంగుళూరు, సెప్టెంబరు 24: కోలారు బంగారు గని కార్మికులు ఆరోగ్యశాఖ కార్యాలయమునకు నిప్పు అంటించుటకు ప్రయత్నించారనే నేరంమీద యూరోపియను ఇన్స్పెక్టర్ల పోలీసులు కార్మికులమీద తుపాకులు పేల్చిరి. ఎంతమంది చనిపోయిందీ యిప్పటి కింకా అంతు తేలలేదు.

బెంగుళూరు న్యాయవాదుల సంఘము వారు యీ దినమున సమావేశమై సంస్థానములోని ప్రస్తుత పరిస్థితులను చర్చించి 15 రోజులవరకు కోర్టులను మూసివేయవలసిందిగా ప్రభుత్వమును కోరిరి.

కాంగ్రెసు నడుపుతున్న సత్యాగ్రహ ఉద్యమమునకు వ్యతిరేకముగా మరిన్ని వారందరూ గుమిగూడి బెంగుళూరు సిటీ కొక్కవద్ద ఒక బహిరంగసభ జరుపుటకు ప్రయత్నించిరి. కాని సభలో కలవరము విపరీతముగా బయలుదేరుటచే సభను అతి త్వరితముగా ముగించవలసి వచ్చెను.

నగరములో నున్న బట్టలమిల్లు మూసి వేయబడియే యుండెను. కోర్టులవద్ద పికెటింగ్ కూడా మామూలుగానే జరుగుచుండెను. పోలీసులు పికెటర్లను పట్టుకొని పోలీసు బండ్లలో తీసికొనిపోయిరి.

మైసూరు కాంగ్రెసు శాసనసభ కార్యాచరణ సంఘం ... శ్రీ కె. సి. రెడ్డి (?) ... టి. సి. రామాచారిగారు 1948 జూలై నాటికి సంస్థానములో బాధ్యతాయుత ప్రభుత్వస్థాపన జరుగునని మహారాజా చేసిన ప్రకటనను అంగీకరించలేదు.

15 సం॥ లోపు వయస్సుగల 40 మంది పిల్లలను యీ ... ప్రభుత్వము విడుదల చేసెను.

రాష్ట్ర ఆహారస్థితి

రంపచోడవరంలో 14 మంది మరణం

రాష్ట్ర అసెంబ్లీలో ప్రకాశంగారి ఉపన్యాసం

చెన్నపురి, సెప్టెంబర్ 25: నేడు ప్రశ్నల కాలానంతరం తిరిగి ఆహార సమస్యపై చర్చ ప్రారంభమైంది. శ్రీ ప్రకాశంగారిట్లు ప్రసంగించిరి.

చాలా విషమ పరిస్థితి తిరిగి వచ్చాం. అప్పుడే 14 మంది తిండిలేక చనిపోయారని వింటున్నాము. నేను ఏవ్యక్తిని నిందించను. ఇది మనమందరము కలసి ఏర్పరచుకున్న విధాన ఫలితము. మన దేశంలో సైతం ఇలా ఆహారం లేక బాధపడటం? నా ప్రభుత్వాన్ని యే పరిస్థితులలో ప్రస్తుత మంత్రివర్గానికి అప్పచెప్పాము? మేము ఎటువంటి పరిస్థితులలో ప్రభుత్వాన్ని స్వీకరించాము? కాని మేము సరైన పద్ధతులవలంబించి గండాన్ని గడిపాము. ఈ ప్రభుత్వానికి ధాన్యసేకరణ పెద్ద సమస్య అయింది. 12 ఔన్సులనుండి 8 ఔన్సులు చేర్చింది మనరేషన్. దీనికంతా కారణం విధానం కేంద్రీకృతం చేయటం. మేము 29 వేల ఆహార సంఘాలని స్థాపించి, ఆహార కార్యక్రమాన్ని వికేంద్రీకృతం చేశాం. ఆహార కార్యక్రమం నాశనంతయే స్థితిలో ప్రజలపై బాధ్యత వేసి, సమస్యను పరిష్కరించాం, కూటికి 94 వంతుల అధికధాన్యం వెంటనే విడుదలయింది. దీన్ని రాజేన్ బాబు, అమెరికా ఆహారనిపుణులు గుర్తించారు. మలబార్లో సహకారసంఘాలు పెట్టి దిగ్గంగా నడిపించాము. మలబారులో 4 లక్షల రూపాయలు ఈ సంఘాలకై ఎలా పంపాలో పంచగలగారని భయపడ్డారు కొందరు మిత్రులు. మనశక్తి మనకు తెలియదు. పోయి ప్రయత్నించండి అని నేను చెప్పాను. 75 లక్షలు సంపాదించారు, ధాన్యసేకరణ చక్కగా సాగింది. సాగుతోంది. ఈ మంత్రివర్గం దాంతోటే ఓం ప్రథమంగా సహకార సంఘాలపై దెబ్బతీశారు. రంపచోడవరంలో అప్పుడే 14 మంది చచ్చిపోయారు. ఎవరో ఒకరు ఈ దారుణ వ్యవహారానికి సమాధానం చెప్పాల్సివస్తుంది మీరు తొత్తులైనా చెయ్యక్కర్లేదు. ఉన్న విధానాన్ని సరిగా అమలుచేసే తీరిపోయేది. నేను ఈ మంత్రివర్గం వెంటే తిరుగుతున్నాను. నేను ఎక్కడుంటుందో అక్కడ ఉంటున్నాను. రంపచోడవరంలో చచ్చిపోయిన 14 మందికి బాధ్యులు డా॥ రాజన్‌గారు. సహకార సంఘాల్ని రద్దుచేయ్యటంద్వారా, భూస్వాములు మిల్లర్లకు సేకరణ అప్పగించటం ద్వారా, నన్నూ నా మంత్రివర్గాన్నీ "అవమానపరచటం" చాలక, పైగా ఒక ఆహారసలహా సంఘాన్ని వేశారు. దానికి అధ్యక్షుడు నా మిత్రుడు రామలింగం చెట్టియార్. ఆయన ఎవరు? ఈయన ఈ సహకార సంఘాలన్నీ అవివేక చిహ్నాలని చెప్పిన పెద్దమనిషి. [ప్రకాశంగారు తిరిగి చర్చ కొనసాగించెదరు.]

శ్రీ ప్రకాశంగారికి ముందు శ్రీ లింగరాజుగారిట్లు ప్రసంగించిరి. అధికారాల గుమ్మ పండించు జిల్లా అను పేరుగల మా గోదావరి జిల్లాలో ఆహారంలేక అప్పుడే 14 మంది జనం చచ్చిపోయిరి. కూర్తి రేషనులు దొరుకుటలేదు. ముఖ్యంగా ఏజన్సీ ఏరియాలో, అధికారుల మనో వికారములమీద ప్రజలు ఆధారపడవలసివచ్చినది. తూర్పు గోదావరిజిల్లాలో 348 వేల టన్నుల ధాన్యము పండునని అంచనా వేయబడినది. ఇది సరైనలెక్క కాదు. అనేక పొలములు 13 అణాల పంటను పండించుచున్నట్లు లెక్కలు వేయబడినవి. నిజానికి ఇవి 10 అణాలలో లేక 8 అణాలలో ఉండును. మా జిల్లాలో 135 వేల టన్నుల ధాన్యము సేకరింపవలెనని ప్రభుత్వపు ఉద్దేశ్యము. 80 వేల టన్నులు ఇంతవరకు సేకరింపబడి, అందులో 80 వేల టన్నులు జిల్లాను దాటిపోయినది. వ్యవసాయ కూలీలకు ధాన్యరూపములో కూలీయిచ్చుటకు బాధపడుచున్నారు. పైగా మా జిల్లాలో పండుచున్న మంచిబియ్యము ఎక్కడికో పంపి, మా పోషకులకు అతిహీనమైన బియ్యం సప్లయి చేయుచున్నారు. మంత్రులు త్వరలోనే ఇక్కడ ఒక బెంగాల్ క్షామం వచ్చునని ప్రకటన చేయుచున్నారు. ఇలాంటి ప్రకటనలు చేసిన సేకరణ ఎట్లు జరుగును?

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:- క్రిందటి శాసనసభలో సమావేశంలోనే ఆహార సమస్యను చర్చించవలెనని నేను సూచించితిని. కాని అట్టి అవకాశమంత్రికి రుచించలేదు. అప్పుడు మంత్రిగారికి మాస్టర్ మైండ్ గారి లెక్కలే గొప్పవి అనిపించినవి. ఎలాగైనా ఉ. ప్ర. ... సంఘాల్ని నాశనం చెయ్యవలెనని అనుకున్నారు. ఆహార సమస్యనుగురించి నేను చూపులేక పోయింది. ఆహారమంత్రిగారి నివేదిక అంతా తప్పుంపోయి ఉ. ప్ర. స. సంఘాలు తమ

కేంద్రం ఆఫీసు ... వెంటనే ... చేయుటకు ప్రభుత్వము వారు ఉత్తర్వు చేసిరి.

చెన్నపట్నంలో తెలుగు రేషన్‌కార్డుల

ఆహారమంత్రి ప్రకటన

చెన్నపట్నం, సెప్టెంబరు 25: చెన్నపట్నంలో రేషను దరఖాస్తు ఫారములు ఆంగ్ల తమిళభాషలందే ఉన్నమాట వాస్తవమా అనియు, అయినచో తెలుగు, మళయాళం, కన్నడ భాషలలో సెందుకు ప్రచురించరనియు శ్రీ తెన్నేటి విశ్వనాథముగారు నేడు మద్రాసు అసెంబ్లీలో అడిగిన ప్రశ్నకు సమాధానముగా తెలుగులో అచ్చువేయుటకు ఉత్తర్వు జారీచేయబడెనని ఆహారమంత్రి డాక్టరు రాజన్‌గారు చెప్పిరి.

డా॥ రాజన్‌గారు సమాధానమిచ్చుచూ సౌలభ్యముకొరకే రేషనింగు ఉన్నచోట్ల మొదట ఆంగ్లమునందే ఫారములు అచ్చు వేయించుచుండెవనియు (మలబారులో తప్ప) తర్వాతతరిమిళము, తెలుగుభాషలలో కూడా అచ్చువేయించితిమనియు చెప్పిరి. క్రిందనేను రేషనింగ్ ఆఫీసరు తెలుగు దరఖాస్తులు అవసరంలేదనియు అందువల్ల అచ్చువేయించలేదనిరి. తెలుగు, తమిళభాషలలో ఈ పేడు అచ్చువేయించవలసిందని అతడు కోరినందున తెలుగు అచ్చువేయుంచెదమనియు, కన్నడము, మళయాళభాషలవారిగురించి అవసరంలేదనియు చెప్పిరి.

సలాంగారు: చెన్నపట్నం ఎవరిదో తేల్చవలసి వచ్చినప్పుడు ఇందులో ఆంధ్రులకు హక్కులేదని నిరూపించుటకు సాక్ష్యపరంగా మాత్రమే సృష్టించుటకు ఇప్పుడు అధికారమునకువచ్చిన ప్రభుత్వము ఒక క్రమమైన పట్టుదల వన్నినారని ఆంధ్రులలో వ్యాపించిన అభిప్రాయమును మంత్రిగారు గమనించినారా?

స:— నాకు తెలియదు. అట్టినుతారో పనను ప్రభుత్వమువారు రంగీకరించరు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:— అయా భాషలవారు వడుచున్న యిబ్బందులవల్ల వారివారిభాషలలో అచ్చువేయించెదరా?

నేనిదివరకే సమాధానం చెప్పియుంటిని.

కోటారి:— హిందూస్థానీ దేశభాష అయినందున ఆ భాషలో వేయించరాదా? (నవ్వు)

సమాధానములేదు.

గోవిందమీనన్:— ఆంధ్రులంత మినులు ఇటువలె వేర్వేరుగా హక్కులతెలుపు కొనుచున్నపుడు మళయాళంలోగూడా అచ్చు వేయించరాదా? సమాధానములేదు.

అర్. వి. స్వామి గార్డన్:- పట్టంలో మెజారిటీ తమిళులైనందున తమిళంలో అచ్చువేయించినసంగతి గ్రహించినారా? సమాధానములేదు.

హమీద్‌ఖాన్‌గారు:—వివిధ భాషలవారు వారివారి భాషల్లో అచ్చువేయించమనుచున్నందున ఆయా భాషలలో అచ్చువేయించెదరా?

స:— భాషా సమస్యను ఈ విధముగా మంత్రి పరిష్కారము చేయలేదు?

హమీద్ ఖాన్‌గారు:— ఒక్క తమిళ మూటాడువారే గాక, ఇతర భాషలవారుకూడా అన్నము తినవలెననియు, బ్రతుకవలెననియు మంత్రిగారికి తెలియునా? సమాధానములేదు.

శ్రీ నాగప్ప:—జనాభా లెక్కలను బట్టి ఫలానివారింతమంది ఉన్నారని ఆ ప్రకారము అచ్చువేయించరాదా?

స: ముందుసంగతులు విచారించిఫలాన భాషలో ఇన్ని కావలెనని అధికారులు వ్రాయుదురు. అటుల తమిళము, తెలుగు నందు అచ్చువేయించవలెనని కోరినందున అట్లు అచ్చువేయించితిమి. మిగతావి అవసరములేదు.

ఇస్మయిల్: ప్రభుత్వమునకు ఫలాన భాషలో ఫలాన ఫారములు కావలెనని తెలియుదా?

స: అధికారులు కోరిన ప్రకారమే ప్రభుత్వము అచ్చువేయింతురు.

సలాంగారు: ఈవివాదమై ఏర్పడిన శంకను నివారించుటకు విచారణ చేయింతురా?

స: ఇందులో శంకకు తావులేదు.

... శాసనస్థితిలోనే పంటపెట్టి కరమైన సేకరణ చేసినట్లు లెక్కలు "నివేదిక"లో ఉన్నాయి. తిరిగి మిల్లర్లచేతికే ఎందుకు పోవాలి సేకరణ? ఇది మాస్టర్ మైండ్ గారి ప్రాబల్యమా? మంచిది ధాన్యసేకరణ ఎందుకు వెనక పడిందో మంత్రిగారు చెప్పలేదు. రైతుకు వివిధంగానూ సహాయము చెయ్యకుండా, ధాన్యం సేకరించాలని ప్రభుత్వపు కోరిక. ప్రభుత్వంవారికి ప్రజాసహకారం అక్కర్లేదు! అధికారుల సహకారం చాలు. పైగా ప్రధానిగారు జబ్బలు గద్దిస్తున్నారు. ఇంతఅవసరం ఏమొచ్చింది? మంత్రిగారు ప్రజాసహకారానికి ప్రయత్నించాలి. పోలీసులపైన మిల్లర్లు, భూస్వాములపై ఆధారపడటం మానాలి. అప్పుడు రైతులు విధిగా ప్రభుత్వంతో సహకరిస్తారు.

ఇంతలో సమావేశము కలహారముకై లేచెను.

రామపాదసాగరం

చెన్నపట్నం, సెప్టెంబర్ 25: రామపాదసాగరం ప్రాజెక్టు కు 1946-47 లో దాదాపు 21 లక్షలు అంచనా వెయ్యగా 17 లక్షలపైచిల్లర ఖర్చు అయ్యెననియు, 1947-48 లో 5 లక్షలపై చిల్లర ఖర్చు అంచనా వెయ్యగా 4 లక్షల 77 వేలపైగా ఖర్చు అయ్యెనని పబ్లిక్ వర్క్సుమంత్రి గా॥ భక్తవత్సలంగారు శ్రీ తెన్నేటి విశ్వనాథంగారికి సమాధానముగా చెప్పిరి.

శ్రీ విశ్వనాథం: 20 లక్షల అంకెకు మంత్రిగారికి ఆధారమేమి?

స: బడ్జెటు అంకెలు.

సలాంగారు: ఆంధ్రరాష్ట్రము వచ్చువరకు ఈ ప్రాజెక్టు ఆలస్యమగునట్లు కాలహరణ మార్గమును మంత్రిగారు అనుసరించుచున్నారని ఆంధ్రదేశమున వ్యాపించిన అభిప్రాయమును మంత్రిగారెరుగుదురా?

స: ఆ ప్రశ్నకు ఆస్కారము నాకు కనిపించుటలేదు.

శ్రీ పి. నటేశన్: ఒక్క ఏడాదిలో 17 లక్షలు ఎట్లు ఖర్చయినవో చెప్పెదరా?

స: పరిశోధన కని, యంత్రముల కని, విదేశపరిశోధకుల కని.

శ్రీ దివుమర్తి రామస్వామి:- జరపవలసినంత త్వరితముగా వ్యవహారమును ప్రభుత్వమువారు నడుపుటలేదని ప్రజ లనుకొనుచున్నది మంత్రిగారెరుగుదురా?

స:-అది చాలా కష్టతరమైన ప్రాజెక్టు, మా ప్రవీణులు అది సాధ్యమని నిర్ణయించారు. మా చేతనైనంతవరకూ మా కాయకష్టలా దాని నమలు పరచుటకు కృషిచేయుచున్నాము. ఇంకను అట్టి అభిప్రాయము ఉన్నచో మేము చేయగలిగేది.

శ్రీ ఎన్. ఎస్. వరదాచారి:-ఈ ప్రాజెక్టు యెంత ముఖ్యమైనదో, వచ్చింది, ఎంత ఉత్సాహము చూపుతున్నారో అదే విధముగా ఇతర ప్రాజెక్టుల ఎడకూడ శ్రద్ధ వహించెదరా?

స: ప్రతి ప్రాజెక్టుకూ మా చేతనైనంతవరకూ చేయుచున్నాము. ఖర్చు చేయుటేకాదు కావలసినది, పని కావలసినది. ఏ ప్రాజెక్టుకు ఎంత అవసరమైన అంత ఖర్చు చేయుచున్నాము.

పి. నటేశన్: యంత్రముల కెంత ఖర్చు చేసినారో, ప్రవీణుల కెంత ఖర్చు చేసినారో మంత్రిగారు తెలిపెదరా?

స: ప్రత్యేక ప్రశ్న వేసిన చెప్పగలను.

శ్రీ గొట్టిపాటి ... బి. గరాజు: ఇది పరిశోధనగా ఘట్టమును దాటినదిగదా?

స: లేదా, ఇంకనూ పరిశోధనలోనే యున్నది.

బేగం అమీరుద్దీన్: ఈ ప్రాజెక్టువల్ల అనేక లక్షల ఎకరములు సాగు అవునని చెప్పుచున్నందున ఈప్రాజెక్టుకంకుస్థాపన ఎప్పుడు జరిపెదరు? ప్రభుత్వం అందుకు ఏమిచేయుచున్నారు?

స: ప్రాజెక్టు సంగతి మాకు బాగా తెలియును. మాకు చేతనైనంతవరకూ చేయుచున్నాము. సాధ్యమైనంత త్వరలో పరిశోధన అయినమీదట చెయ్యగలము.

రజాఖాన్: విదేశములకు పంపిన స్పెషల్ ఇంజనీరు ఏమైన నివేదిక సమర్పించెనా?

స: ఆ సమర్పించినాడు.

ఇస్మయిల్‌గారు: ఇంకనూ పరిశోధన జరుగుచున్నందున, ఇది బ్రహ్మాండమైన ప్రాజెక్టు అయినందువల్లా దీనిని విరమించుకొను అవకాశముగూడా ఉన్నదా?

స:— అవును ప్రాజెక్టు అసాధ్యమైనా నిర్మింపవచ్చునని ప్రవీణులు తెలిపిరి.

శ్రీ నిమ్మగడ్డ వెంకటసుబ్బయ్య:— రామపాదసాగరమువల్ల ఇతర ప్రాజెక్టు లన్నీ వెనకపడిపోవుటలేదని మంత్రిగారు హామీ యివ్వగలరా?

స:— రెంటికీ సంబంధములేదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:— ఇంజనీరుగారు సమర్పించిన తాత్కాలిక నివేదికను ప్రభుత్వమువారు ప్రకటించుదురా?

స:— వాగ్దానము చెయ్యలేము. ఆలోచింతము.

సలాంగారు:— అదిఆసాధ్యమయిన ప్రాజెక్టు అన్నమాటతో దానిని ఆపివేయ్యమని మంత్రిగారు హామీ యిత్తురా?

స:— నాకా ప్రశ్న అర్థముకుటలేదు.

హమీద్ ఖాన్ గారు:— పరిశోధన కెంత వెచ్చించెదరు?

స:— ఎంతైనను వెచ్చించెదము. పరిశోధన అగువరకు.

కోటారి:— ప్రవీణుల నివేదికను ప్రచురించరా?

స:— అక్టోబరు మాసములో గౌరవసభ్యుల ప్రత్యేక సమావేశమును పిలచి స్పెషల్ ఇంజనీరుగారు ఈ విషయముల బోధపరచుటకు ఏర్పాట్లు చేయుచున్నాము.

ఎన్. నాగప్ప:— రామపాదసాగరం ప్రాజెక్టుఎప్పుడు పూర్తి అవుతుంది? ఇతర ప్రాజెక్టుల ఎప్పుడూ చేపట్టెదరా? స:—అట్లాగే.

పశ్చిమ పంజాబు కాందిశీకుల రక్షణ విషయంలో బ్రిటిష్ సైనిక ఉద్యోగుల బేపూచీ ప్రవర్తన

ఎక్కువ సేనలను ఉపయోగించవలెనని పండిట్ కుంజ్రూ హెచ్చరిక

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24: "పంజాబు సరిహద్దుసైన్యం శాంతిభద్రతల సంరక్షణలో సివిలు అధికారులకు సహాయం చెయ్యడానికి నియమింపబడింది. కాని అది స్వధర్మం నిర్వహించలేకపోవడంవల్ల దాన్ని రద్దుచెయ్యవలసి వచ్చింది. కారణమేమిటో తెలియదు గాని ఈ సైన్యంలో చాలాభాగం తూర్పు పంజాబులోనే నియమించబడింది. తూర్పు పంజాబులో సైనికులు ప్రవర్తించినంత జాగ్రత్తగా పశ్చిమ పంజాబు సైనికులు ప్రవర్తించలేదన డానికి షేకుపుర్లా దారుణసంఘహత్యలే నిదర్శనం. వీటికికూడా అక్కడవున్న బ్రిటిషు ఉద్యోగులే కారకులని చాలామంది అంటున్నారు. సరిహద్దు సైన్యసేనాని, విభాగ పురో...

సైన్యాలు పెంచడం అవసరం

తూర్పు పంజాబు ప్రాముఖ్యం

గాంధీజీ ఉద్బోధ

(1 వ పేజీ తిరువాయి)

మంచిచేసేది నాయిరోగా, అందరికీ గొప్ప చెడు ప్రాప్తించగలదు.

...తాము కలహించుకుంటూ వుంటే, తాము సంపాదించుకున్న స్వాతంత్ర్యమును జీర్ణించుకోలేక పోతున్నారని ఉన్నవు కాగలరు. ఒక అధినివేశం సక్రమంగా ప్రవర్తిస్తూవుంటే, రెండవదికూడా సక్రమంగా వ్యవహరింపవలసివస్తుంది; ప్రపంచమంతా అందుకు ప్రోత్సాహం చేస్తుంది. కాంగ్రెసు చరిత్రనే నిర్లక్ష్యం చేసి, ఇండియన్ యూనియన్ ఇతర మతములను రక్షణలేని హిందూ రాజ్యంగా మారిపోతుందని ఎవరంటారు? ఈ విధంగా తమను తాము సంకుచితపరచుకోకూడదు. జునాఘడ్‌లో ఏమి జరుగుతున్నదో చూడండి. తక్కిన కథియవాడ్ సంస్థానముల ప్రజలు, సంస్థానాధీశ్వరులు జునాఘడ్‌తో పోలిస్తే పాకిస్తాను సందేశాలు ... స్థానములనుండి జునాఘడ్ వేరుపడిపోదని నా నమ్మకం. ఇందుకారణముకూడా చట్టబద్ధ పరిపాలన వ్యవహారం అవుసరం."

కార్యవర్గ తీర్మానం

భారతప్రభుత్వ ఆక్షేపణ

భారతదేశంలో అమెరికా పెట్టుబడులు

మాస్కో, సెప్టెంబరు 24: "బ్రిటిషువారు పెట్టుబడిపోయాయి. అమెరికన్ల పెట్టుబడి ...

కార్పొరేషను ఎన్నికల వాయిదా

చెన్నపట్నం తగాదా కారణమా?

చెన్నపట్నం, సెప్టెంబరు 25: మద్రాసు కార్పొరేషను ఎన్నికలను మరో ఆరు మాసములపాటు వాయిదా వేయుమని ప్రభుత్వమువారు ఉత్తర్వుచేసిరి. కాని ప్రకారము మే వరకూ ఈ సభ్యులే ఉందురు.

ఈ విషయమై నిన్న పార్టీలో ఒక సభ్యుడు ప్రశ్నించగా ఓటర్ల పట్టీలు సరిగా లేనందువల్లనే ఇట్లు వాయిదా వేయుట జరిగినదని స్థానిక స్వపరిపాలన శాఖామాత్యులు శ్రీ చంద్రమౌళిగారు తెలిపినట్లు తెలియుచున్నది.

హైదరాబాదు దినవు

మహాత్మా గాంధీ 79 వ జన్మదినోత్సవం

రెండు నెలల్లోగా 10 లక్షల సైన్యం తయారు కావాలి

కొల్హాపూర్ మహారాజుకు బోపట్కార్ విజ్ఞప్తి

'సింధురాష్ట్రాన్ని వదలవద్దు'

అక్కడి హిందువులకు సురవర్ధీ ద్వారా గాంధీజీ సందేశం

కరాచి, సెప్టెంబరు 24: "సింధురాష్ట్రాన్ని వదలి వెళ్ళకుండా అక్కడే వుండవలసినది" అని సింధు హిందువులకు గాంధీమహాత్ముడు బెంగాల్ మాజీ ప్రధాని సురావర్ది ద్వారా ఒక సందేశాన్ని పంపించాడు. సురవర్ది 'శాంతిదూత'గా ఇక్కడికి వచ్చి ఈ వేళ సాయంత్రం కాయిదే ఆజాం జిన్నాను కలుసుకొని గంటన్నరసేపు సంభాషించాడు. ఆయన రేపు ఢిల్లీకి వెళ్లి గాంధీజీతో ఇక్కడి పరిస్థితులను వివరించాడు.

విలేఖరుల సభ

పాకిస్తాన్ కాంగ్రెస్ పంథా

యుద్ధప్రసక్తి బూటకం

గాంధీజీ హితబోధ

ప్రకటన

ప్రకటన

సెంట్రల్ న్యూస్ ఆర్గనైజేషన్, ఆల్ ఇండియా రేడియో, న్యూఢిల్లీ వారికి తెలుగు, అరవము న్యూస్ రీడర్లు కావలయును.

అర్హత ననుసరించి నెల 1-కి రు. 200/- మొదలు రు. 300/- వరకు (అన్నియు కలుపుకుని), ప్రత్యేక పరిస్థితులలో ఇంకను ఎక్కువగానూ జీతమీయబడును. ఈ ఉద్యోగము టెంపరరీ కాంట్రాక్టుల పద్ధతిమీద నుండును. స్త్రీలు కూడా దరఖాస్తు చేయవచ్చును. ఢిల్లీ, మద్రాస్, తిరుచినాపల్లి స్టేషనులలో నిర్ణయింపబడే తేదీలలో, ఆడిషనులు జరుగును. ఈ మూడు స్టేషనులలో నొకచోటికి దరఖాస్తుదారులు స్వంతఖర్చుపై ప్రయాణము చేయవలసియుండును. [illegible] ఈ ప్రకటన వెలువడిన 3 వారములలోగా "డైరెక్టర్ ఆఫ్ న్యూస్ అండ్ ఎక్స్టర్నల్ సర్వీసెస్, ఆల్ ఇండియా రేడియో న్యూఢిల్లీ" వారికి దరఖాస్తు చేయవలయును.

1. వయస్సు.
2. జాతి (Sex).
3. విద్య ఇంకా ఇతర అర్హతలు, ఈ పనికి ఉపయోగపడే అనుభవము.
4. మీరు ఏ భాష ద్వారా పనిచేయదలచుకున్నారు?
5. ఆడిషనుకు మీరు ఎక్కడకు రాదల్చుకున్నారు?
6. ప్రస్తుతపు ఉద్యోగము.
7. నియమింపబడినచో, మీరు ఎంత వేగముగా పనిలో చేరగలరు?

నోటీసు

రాజమండ్రి అ॥ సబ్ కోర్టులో
O. S. 71/1947.

వాదులు: కొవ్వలి సత్యనారాయణమూర్తి వగైరా.

ప్రతివాదులు: కొవ్వలి శేషసూర్యనారాయణ వగైరా.

1-వ ప్రతివాది: కొవ్వలి శేషసూర్యనారాయణగారు [illegible] విశాఖపట్నము,

పై నెంబరులో వాదులకు ప్రతివాదులు [illegible] భూములు [illegible] వాదులు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో 1-వ ప్రతివాదికి ఎన్ని సార్లు నోటీసులు చేయించినను అమలు జరుగలేదు. 1-వ ప్రతివాదికి నోటీసు [illegible] 9-10-1947 తేదీకి వాయిదా అయియున్నది [illegible] 11 గంటలకు [illegible] ఎక్స్‌పార్టీగా విచారణ కాబడును.

రాజమండ్రి } 10-9-47. } చానలి బంగార్రాజు, వాదుల అడ్వకేటు.

మద్రాసు అసెంబ్లీ

చెన్నపురి, సెప్టెంబర్ 24: శాసనసభ యీ 11 గంటలకు చెన్నరాష్ట్ర శాసనసభ శ్రీ శివషణ్ముగంపిళ్ళై గారి అధ్యక్షతక్రింద సమావేశమైనది.

శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు చిన్న ఆఫీసరలపై గుమాస్తాలపై రహస్య రిపోర్టులను వ్రాయుపద్ధతి ఇంకను నడుపబడుచున్నదా అని అడిగిరి.

ప్రధాని బదులు డా॥ సుబ్బరాయన్ సమాధానం చెప్తూ ఔనన్నారు.

శ్రీ రాఘవయ్య: యన్. జి. ఓ. సంఘమువారి పద్ధతిని మార్చవలెనని ఏమైనా విజ్ఞాపన చేసికొన్నారా?

సమాధానం: చేసుకున్నారు కాని మామూలు ప్రకారం ఆవిజ్ఞాపన నిరాకరింపబడ్డది.

శ్రీ రాఘవయ్య: ఈపద్ధతి వ్యక్తిగత ద్వేషములపై నాధారపడి వుండదా?

స: అది అధికారుల సమగ్రతలనుబట్టి యుండును.

మాలిక్ ఖాన్ సాహెబ్: ఈ రహస్య రిపోర్టులను వమ్మట 'వెనుకగా పొడుచుట' వంటిదికాదా?

స: ఏదైనా రిపోర్టు వచ్చినప్పుడు ఇతరు పార్టీలు సంప్రదించబడును.

శ్రీ నాగప్ప: ఈ రిపోర్టులు అధికారుల "మనోవికారముల"కు సంబంధించినవా లేక "ఆఫీసు కార్యముల"కు సంబంధించినవా?

స: ప్రభుత్వమునకు అధికారుల శక్తులు తెలియును.

శ్రీ నటేశన్: ఏదైనా కేసువచ్చినప్పుడు గుమాస్తాలకు ఆ రిపోర్టులను చూచుటకు అధికారమున్నదా?

స: లేదు.

గృహనిర్మాణ కార్యక్రమము

శ్రీ రాఘవయ్య: గృహనిర్మాణమునకు సంఘము లెక్కడెక్కడ స్థాపింపబడినవి?

శ్రీ డానియల్ థామస్: మధుర, రామనాడ్, మంగుళూర్, తిరుచినాపల్లి, మద్రాస్, తిరునల్వేలి, కాకినాడలో ఒక ఆఫీసును పెట్టనున్నాము.

శ్రీ రాఘవయ్య: బీదలకు ప్రత్యేకముగా గృహనిర్మాణమునకు ఎందుకని పూనుకోవరు.

స: గృహనిర్మాణ సంఘపు నివేదిక వచ్చినతరువాత చూసెదము.

శ్రీ రాఘవయ్య: ముందుగా రాష్ట్రీయులోని బీదవారలకు, [illegible]వారికి గృహము లేల నిర్మించరు?

స: అది చాలా పెద్దప్రశ్న.

శ్రీ రామస్వామిముదలియారు: మునిసిపాలిటీలు, స్థానికసంస్థలు గృహనిర్మాణములకు పూనుకోవచ్చునా?

స: అవును.

శ్రీ నాగప్ప: రైల్వేకంపెనీలు కొన్ని భూములను ఇళ్ళస్థలములుగా ఉపయోగించుటకు తగినవిగా లేవు. ఆ రూల్సు మార్చెదరా?

సలాంసాహెబ్: గృహనిర్మాణ కార్యక్రమమంతా తమిళనాడులోనే జరుపదలచిరా? ఆంధ్రదేశంలో ఎక్కడా ఎందుకని ప్రారంభించలేదు?

స: ఆంధ్రులు ప్రభుత్వసహాయం లేక నే ఇళ్లుకట్టుకోగలరని నా అభిప్రాయం (అని మంత్రిగారు నవ్విరి.)

రజాఖాన్: బదిలీలు అగుచున్న ఆఫీసర్లకైనా వెంటనే క్వార్టర్సు కట్టరాదా?

స: మద్రాసులో మాత్రమే ఆఫీసర్లు ఉంటున్న ఇళ్ళను, వారు బదిలీ అయినప్పుడు వారిస్థానే వచ్చేవారికి ప్రత్యేకిస్తున్నాము.

శ్రీ తెన్నేటి విశ్వనాథం: మున్సిపాలిటీలు, పంచాయితీలకు ఆర్థికచిక్కులుంటాయి. కాన ప్రభుత్వమే గృహనిర్మాణమునకు పూర్తిగా పూనుకోరాదా?

స: పని ప్రారంభించిన తర్వాత చూడవచ్చు.

శ్రీ తెన్నేటి: నా ప్రశ్నకు సమాధానం లేదు. ఆట్టిసంస్థలు ఆర్థికంగా వెనకపడి ఉన్నట్లు అందరికీ తెలుసు కదా?

స: అది పొరపాటు. కొంతం [illegible] ఉంది చాలాచోట్ల.

ఇస్మాయిల్ సాహెబ్: [illegible] మునకు కావలసిన ఇనుము దొరకుట లేదు

స: అది అఖిలభారత సమస్య, నేతనైనంతవరకు చేస్తున్నాము.

[illegible] విషయములో [illegible] చిల్లర వర్తకులకు ఎక్కువ [illegible] కల్పించవలెనని చిన్న కౌలన్ సాహెబ్ గారనిరి. పరిశ్రమల మంత్రి శ్రీ [illegible] గారు ఆలోచింతుమనిరి.

శ్రీ ఆనందన్ నంబియార్: వారికి ఎందుకు వసతులు కల్పించాలి?

స: [illegible] ఆలోచించుచున్నాము.

శ్రీ [illegible]: [illegible]

స: [illegible] (నవ్వు.)

శ్రీ [illegible]: [illegible] బ్లాక్ మార్కెట్లయిపోవా.

జమీందారీలరద్దు బిల్లుపై పార్టీలో ఓటింగు

అక్టోబరు 8 వ తేదీన తీసుకొనుటకు నిర్ణయము

చెన్నపట్నం, సెప్టెంబరు 25: మద్రాస్ ప్రభుత్వ రెవెన్యూమంత్రి కళా వెంకట్రావుగారు నిన్నరాత్రి శాసనసభ కాంగ్రెసుపక్ష సమావేశములో మాట్లాడుచూ గౌరవసభ్యులు బిల్లువిషయమై అనంతముగా చర్చచేసి ప్రయోజనము లేదనియూ అవసరమైనా సవరణలకు కాలము వచ్చినదనియూ చెప్పిరి. (1) 1802 కంటెను పోవుటయా, రైత్వారీ రేట్లకు తగ్గించుటయా (2) పరిహారమివ్వవలెనా? కూడదా? అయిన ఎట్లు? (3) ఈనాములనిందు చేర్చవలెనా? మినహాయింపవలెనా? దేవాలయాల ధర్మాలయాల ఈనాములమాటేమి? సభ్యులు తమ నిర్ణయము నివ్వవలసి ఉన్నదనియూ మిగతా విషయములు స్వల్పమైన వనియూ చెప్పిరి.

శ్రీ ముత్తురంగ మొదలియారుగారు దేవాలయముల, ధర్మాలయముల ఈనాముల నీ బిల్లునించి మినహాయించవలెననిరి. శ్రీ కాశీశ్వర్రావు, కడప కోటిరెడ్డిగారు చిన్న ఈనాములనీ బిల్లునుంచి తప్పించవలెననిరి.

పైడా వెంకటనారాయణగారు జమీందారీ విధానము తప్పుపద్ధతిపై నిర్మింపబడినదనియూ, అందువల్ల పరిహారమే ఇవ్వనవసరము లేదనియూ, ఈనాముల నీ బిల్లునుంచి మినహాయించరాదనియు తెలిపినటుల తెలియుచున్నది.

కె. వరదాచారి, పి. కందస్వామి, ఎ. సుబ్రహ్మణ్యం ఆర్. వి. స్వామినాథన్, గారలు తమ తమ అభిప్రాయముల వెల్లడించిరి.

అనంతరము అక్టోబరు 8 వ తేదీన పార్టీలో పై వాంశములపై క్లాజువారీగా ఓటింగు తీసుకొనబడును. ఉదయం 8½ గంటలనుంచి సాయంత్రం 5 గంటలదాకా భోజనములకు గూడా వేళచోటికి పోకుండా కార్యనిర్వాహక పార్టీ వారి విషయమును ఆఖరుసారి నిర్ధారణ చేసెదరని తెలియుచున్నది.

స: బ్లాక్ మార్కెట్లు సరుకుల నాశనం చేయబడ్తాయి.

శ్రీ నాగప్ప: ఇంతవరకు ఎన్ని బ్లాక్ మార్కెట్ దార్లను పట్టుకున్నారు?

స: ప్రశ్న సమగ్రంగాలేదు. ఏఏ డిపార్ట్మెంట్లో ఎన్ని జరిగాయో చెప్పాలంటే నోటీసు ఇవ్వండి.

శ్రీ బి. వెంకటనారాయణరెడ్డి: రాష్ట్రంలో [illegible] రోడ్డును ఏల ఆపివేశారు?

శ్రీ చంద్రమౌళి: అది యుద్ధకాలంలో అనగా 1945-46 లో ప్రారంభింపబడినది. కాని కొన్ని కారణాలచే ఆపివేయబడినది. తిరిగి ఈ సంవత్సరమే నెల్లూరుజిల్లా బోర్డువారు దానిని పూర్తిచేయటం ప్రారంభిస్తారు.

శ్రీ నాగప్ప: కొన్ని కొన్ని జిల్లా బోర్డులు, బడ్జెటులకు ఓ యర్ సెక్షన్ ఆలవెన్సులు ఇవ్వటంలేదు.

శ్రీ అవినాశిలింగం: ఏ ఏ బోర్డులు?

శ్రీ నాగప్ప: కర్నూలుబోర్డు.

శ్రీ అవినాశిలింగం: ఆ విషయం చూస్తాను.

నర్సులు అడ-మొగ

ఆడనర్సులకన్న మగనర్సులకు ఎక్కువ విద్యార్హతలుండాలని విధించిరి. మగనర్సులకు పురిటికేసులు చేర్పరేమి, స్త్రీల వార్డులకు [illegible] ఇంగ్లండులో కూడ లేదు—అని [illegible] దూగారు.

ఆరోగ్యశాఖమంత్రి ఎ. బి. షెట్టిగారు బదులుచెప్పుచు అధిక విద్యార్హతలను ఉంచినచో స్త్రీ లెక్కువమంది నర్సులుగ రారనియూ, మగనర్సులకన్న మూడురెట్లు అధికంగా స్త్రీ నర్సులను నియమిస్తున్నారనియూ చెప్పిరి. మగనర్సులు సిక్ వార్డులందు సుఖరోగాలు, [illegible] చేర్చబడుదురు. పురిటిచికిత్సకు స్త్రీలనే నియమించబడుదురు. మగనర్సులకు గూడా యిచ్చుట గూర్చి ఆలోచిస్తున్నాము.

ఉపప్రశ్నలకు బదులిస్తూ ఆడనర్సులు, అవివాహితులుగానే యుండాలనియూ, వారు వివాహం చేసుకుంటే ఉద్యోగంనుండి తొలగించబడుదురనిరి. మగనర్సులేల వివాహమాడి నిచ్చినచో [illegible] అనర్హులగుదురు [illegible]. మగనర్సులను ప్రత్యేకంగా కొన్ని పనులకొరకే నియమించెదరు [illegible] పురిటికేసులకు పంపలేదు. [illegible] చూసుకొంటే [illegible] [illegible] ప్రకారం మంత్రి [illegible] శ్రీ [illegible] జవాబు చ్చెను.

1947 జూన్ 30-వ తేదీనాటి ఆడిటుచేసిన బాలెన్సుషీటు, సంక్షిప్త ప్రకటనము.

అప్పులు

	రు అ పై	రు అ పై
మూలధనము		
అనుమతిపొందినది	1,00,00,000--0--0	
జారీచేయబడి చందా వేయబడినది	72,00,000--0--0	
పిలువబడి, చెల్లింపబడినది		52,91,935-14--1
రిజర్వుఫండు		60,72,602--4--0
పెంషన్ ఫండు, ఇతరఫండ్లు		17,61,540--7-11
ఫిక్స్‌డ్ డిపాజిట్లు, కరెంటు డిపాజిట్లు, ఇతర డిపాజిట్లు		19,41,01,757--8-10
నెగోషియేట్ చేసిన విదేశీ బిల్లులయొక్క, లెటర్సు ఆఫ్ క్రెడిట్ యొక్క లయబిలిటీ		71,66,691-10--6
ఎదుటచూపిన ప్రకారము వసూలుకావలసిన బిల్లులు		97,98,880-15--7
చిల్లర లయబిలిటీలు		60,66,496--0--2
లాభనష్టముల అక్కౌంటు		
అర్ధసంవత్సరమునకు నికరలాభము	10,57,342-12-10	
గత సం॥ నుండి లెక్కకు తేబడిన మిగులు మొత్తము	62,286--0 -1	11,19,628-12-11
లాభము వినియోగపరిచిన వివరము 30-6-47		
రిజర్వుఫండు రు 62 లక్షలకు పెరుగునట్లు రిజర్వుఫండుకు చేర్చినది	1,27,897-12--0	
పన్నులు చెల్లించుకొరకు ట్రాన్స్‌ఫరుచేసినది.	5,00,000--0 -0	
1947 జూన్ 30-వ తేదీతో అంతమైన అర్ధసం నకు సాలుసరి 10% రేటున తాత్కాలిక డివిడెండుకు, సాలుసరి 4% న బోనసు (రాబడిపన్ను లేకుండ) కున్నూ	3,86,500--0--0	
తరువాత లెక్కకు తీసికొనినది	1,25,731--0-11	
	11,19,628-12-11	
మొత్తము		రు 28,18,78,988-10-0

ఆస్తులు

		రు అ పై
హాజరులోను, బ్యాంకుల వద్దను ఉన్న రొక్కము		4,17,73,442--0--8
ప్రభుత్వపు సెక్యూరిటీలలోను, ట్రస్టు సెక్యూరిటీలలోను పెట్టుబడి		6,57,68,828--8--5
జాయింటు స్టాకు కంపెనీల, షేర్లలోను, డిబెంచర్లలోను పెట్టుబడి		13,32,611--4--0
సిబ్బంది సెక్యూరిటీ - షెడ్యూల్డు బ్యాంకులలోను, ట్రస్టు సెక్యూరిటీలలోను డిపాజిటుచేసియున్నది.		6,74,886-15--6
పెట్టుబడులమీద వడ్డీ		6,91,192-10--0
ఋణములు, డిస్కౌంటుచేసిన బిల్లులు, ఇతర అడ్వాన్సులు —		
పూర్తిగా హామీ ఉన్నవి	7,93,02,583-14--1	
కొన్న బిల్లులు	87,26,872--0--7	
డిస్కౌంటుచేసిన బిల్లులు	16,54,675--0--0	
ఒక్కరిచే గాని, లేక అనేకమందిచే గాని వ్యక్తిపరముగా హామీ ఇవ్వబడిన అప్పులు	1,07,68,590-15--7	
అనుమానముగా ఉన్నట్టి లేదా, రానట్టి బాకీలు, ఏర్పాటు చేయబడనివి	లేవు	
		10,10,52,221-14--3
స్థిరాస్తులు.		3,94,459--8--3
పుస్తకములు, స్టేషనరీ		3,17,825-13--8
నెగోషియేట్ చేసిన విదేశీబిల్లులు, లెటర్సు ఆఫ్ క్రెడిట్ మీద ఖాతాదార్ల లయబిలిటీ		71,66,691-10--6
వసూలు కావలసిన బిల్లులు		97,98,880-15--7
చిల్లరలు		22,18,547-15--6
మొత్తము		28,18,78,988-10--0

అమ్మకమునకు గాని అద్దెకుగాని

ఒక (సూపర్ సింప్లెక్సు ప్రొజక్టరు) 14 హెచ్. పి. లిస్టరు ఇంజను, 7.5 K. W. 110 వోల్టుల నేషనల్ జి. ఇ. సి. డైనమో, 2 K. V. A. కన్వర్టర్ కలిగిన సరికొత్త సినిమా ఎక్విప్‌మెంటు.

ఇంజన్లు

(సాధారణముగా ఎఫిషియంట్ ఇంజన్లు అని పిలువబడుచున్నవి.)

యూనియన్ 10 హెచ్. పి. ఇంజన్లు, 8 K. W. 110 వోల్టులు E D C C, 7.5 K. W. నేషనల్ జి. ఇ. సి. 5 K. W. మార్క్లీ డైనమోలు 14, 9 హెచ్. పి. లిస్టర్, 16 హెచ్. పి. ఫౌలర్, 10 హెచ్. పి. యూనియన్ ఇంజన్లు, 2 K. V. A. కన్వర్టర్లు.

వివరములకు:

నేషనల్ సౌండ్ ఇంజనీరింగు వర్క్సు, కాకినాడ.

గవర్నమెంట్ ఆఫ్ ఇండియా
డిస్పోజల్స్ పక్ష బులెటిన్

అమ్మబడుచున్నది

మీకు వీటిపైన ఆసక్తి ఉంటే:

1. టెండర్లు బహిరంగంగా తెరచి, ఉదహరించబడిన రేటులవరకు పైన గరిష్టరేటు పెట్టినవారికి విక్రయించబడే మిగులుపస్తువుల పట్టికలు.
2. ముఖ్యమైన వేలంఅమ్మకాలకు సంబంధించిన ప్రకటనలు, మొత్తం రాశిలో నిర్దీకరకాలయొక్కయు, కలగలుపు మొత్తములయొక్కయు ప్రత్యేక అమ్మకాలకు సంబంధించిన ప్రకటనలు.
3. అమ్మకంషరతులు, టెండర్ల వద్దతి, టెండర్లకు ఆఖరుతేదీ.
4. మిగులు నిల్వలకు సంబంధించిన ఇతర భోగట్టా.

ఈ క్రింద ఇంగ్లీషులో ఉన్న కూపనును పూర్తిచేసి చందాదారుగా చేరండి.

ఆరు నెలలకు చందా రు 5 లు; ఈ మొత్తాన్ని ముందుగా మనియార్డరు ద్వారా గాని, క్రాస్‌చెయ్యని పోస్టల్ ఆర్డరు మూలముగాగాని పంపవలెను. చెక్కులు, పోస్టేజిస్టాంపులు అంగీకరించబడవు.

అంతేగాక, కొద్ది ప్రతులు, ప్రతి 1 కి 8 అణాలవెలకు (స్వయంగా కొనుక్కోడానికి) న్యూఢిల్లీ, బొంబే, కలకత్తా, లాహోరు, కాన్పూరు, మద్రాసు, కరాచీలలోని డిస్పోజల్సు ఆఫీసులలో దొరుకుతవి.

COUPON

CUT HERE .... CUT HERE

The Director of Publicity,
Directorate-General of Disposals,
Shahjahan Road, NEW DELHI.

Please enrol me as a subscriber for the Disposals Fortnightly Bulletin. Money Order No.————— has been sent to you separately/Postal Order for Rs. 5/- is enclosed herewith, being my subscription for six months.

Name (in Block letters)

Representing Firms

Address (in Block letters)

Town (in Block letters)

Name of Trade Association or Chamber of Commerce

CUT HERE .... AC 269

Issued by the Directorate-General of Disposals, Industries and Supplies Department, New Delhi.

ఆహార పరిస్థితి

రేషన్ పెంచ వీలులేదని సప్లయిమంత్రి ప్రకటన

హైదరాబాదు, సెప్టెంబర్ 23 ఈ సంస్థానంలో ఏర్పడుచున్న ఆహార పరిస్థితిని బట్టి, రేషన్ పెంచడానికి వీలులేదని నిజాం ప్రభుత్వ సరఫరా శాఖమంత్రి శ్రీ పింగళి వెంకట్రామా రెడ్డిగారు నేడు హైదరాబాదు శాసనసభలో ఒక ప్రశ్నకు ప్రత్యుత్తరమిస్తూ తెలియచేశారు

హైదరాబాద్ నగరంలో 9 లక్షల రేషన్ కార్డులు జారీఅయినాయనీ, రోజుకు 8 వేల బస్తాల ధాన్యం విడుదల అవుతున్నదనీ సరఫరాశాఖ కార్యదర్శి మరో ప్రశ్నకు ప్రత్యుత్తరంగా చెప్పారు సంస్థానంలో 16 పట్నాలలో రేషనింగు అములులో వున్నదనీ, ఆ పట్నాలలో కొన్నిటికి దంచదారా, కొన్నిటికి గోధుమలు, కొన్నిటికి బియ్యమూ అందచేయలేదనీ, తమ సరఫరాలూ, రవాణా సౌకర్యాలూ లేకపోవడం ఇందుకు కారణమనీ కూడా అయన అన్నారు

భారత ప్రభుత్వం హైదరాబాదుకు కేటాయించిన ధాన్యం సకాలంలో రాలేదనీ, ధాన్యం ...పు నిలవలు చాలా తక్కువగా ఉంటున్నాయనీ, రేషన్ చేయబడిన ఒకపదార్థం లోటు అయినప్పుడు ఇతరపదార్థాలతో ఆలోటు భర్తీ చేస్తున్నారని ఆయన చెప్పారు

బొగ్గుగనులలో పనినిమయమై

నిబంధనలు

1947 అక్టోబర్ 1-వ తేదీనుంచీ బొగ్గు గనులలో పనికి స్త్రీలనూ, పిల్లలనూ నియమించరాదని ప్రభుత్వం ఉత్తరవు చేసి...

సత్యాగ్రహం: అరెస్టులు

పత్రికలకు నిజాం ప్రభుత్వపు హెచ్చరిక

హైదరాబాద్, సెప్టెంబర్ 23 నిజాం ప్రభుత్వ ప్రచురణాశాఖ ...

వరంగల్లులో ముస్లింల కార్యక్రమం

ప్రభుత్వం కొరతయత్నం

హయగ్రీవాచారిగారి ప్రకటన

బెజవాడ, సెప్టెంబరు 22 తెలంగాణ కాంగ్రెస్ ఐక్యము నియంత శ్రీ జి హయగ్రీవాచారిగారు ఈదిగంగా ప్రకటించారు

"హైదరాబాదులోని నిజాం నాజీతర పాలన మూలంగాను, ముస్లిం గుండాల దౌర్జన్యాలవల్లను కొన్ని వేలమంది, తమ వ్యాపారాలను వదలి కాందిశీకులై, యిండియన్ ప్రాంతాలకు, ముఖ్యంగా ఆంధ్ర జిల్లాలకు వచ్చినారు. యింకా వస్తూవున్నారు. ఆట్టి కాందిశీకులు, తమ వివరాలను బెజవాడలో నున్న నిజాం ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయానికి తెలుపుతే వారికి అవసరమైన సౌకర్యాలు కలుగజేయుటకై ప్రయత్నించడం జరగుతుంది. ఈ విషయాన్ని కాందిశీకులు గమనించి వెంటనే తమ పూర్తి వివరాలను వ్రాసి పంపవలసినదని కోరుచున్నాను"

సెప్టెంబరు 17న మధిర తాలూకా తహశీల్దార్, అబ్కారీ ఇన్‌స్పెక్టరు మొదలగు ఉద్యోగులు 30 మంది రిజర్వు పోలీసులతో ... గ్రామంపెల్లి, శ్రీ బొలదుసు ఆనందరావుగారిమీద ... ఇంట్లో ధాన్యం ... కడుల ... పరిసర...

రాజ్యాంగవిధానం ముసాయిదా

పార్లమెంటరీ బోర్డు అధ్యక్షుని తాఖీదు

చెన్నపురి, సెప్టెంబరు 25: రాజ్యాంగ పరిషత్తువారి రాజ్యాంగముపై రాష్ట్ర శాసనసభలు సంప్రదింపబడవలెనని యూ, అభిప్రాయమును వెల్లడించనివ్వవలెననియు డా॥ లక్ష్మణ స్వామిగారు కౌన్సిలులో ప్రతిపాదించిన తీర్మానముపై కాంగ్రెస్ శాసన సభ్యులు బలపరచవలెనా? వ్యతిరేకించవలెనా? అని శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు పార్టీ నాయకునికి ఒక జాబు వ్రాసిరటులను. పార్టీ నాయకులు రామస్వామిరెడ్డిగారు అందుకు సమాధానముగా ఈవిషయమై సభ్యుల హక్కుల నరికట్టి కాలుచేతుల బంధించుట నా అభిమతము గాదనియూ యథేచ్ఛగా ఓటు చెయ్యవచ్చుననియు వ్రాసిరటులను తెలియుచున్నది. కాని సెంట్రల్ పార్లమెంటరీబోర్డు అధ్యక్షులు సర్దార్ పటేల్ గారు ట్రంకుఫోనుపై శాసనసభా నాయకులు డా॥ సుబ్బరాయనుగారిని పిలిచి, ఆ తీర్మానమును ఎదుర్కొనవలసినదని తాఖీదు నిచ్చిరనియూ, అందువల్ల మద్రాసు శాసన సభ కాంగ్రెసుపక్షమువారు డా॥ లక్ష్మణ స్వామిగారి తీర్మానమును త్రోసిపుచ్చ నిశ్చయించిరనియూ తెలియుచున్నది.

కౌన్సిలులో చర్చ

మదరాసు, సెప్టెంబరు 25: నిన్న మధ్యాహ్నం మదరాసు కౌన్సిలులో ప్రశ్నల అనంతరం, డిప్యూటీ ప్రెసిడెంటు యా క్రిందివారు హౌస్ కమిటీకి ఎన్నుకోబడినట్లు ప్రకటించిరి. డా॥ సయ్యద్ తాజుద్దీన్, బి. భీమరావు, యల్. సుబ్బరామరెడ్డి, సి. పెరుమాళ్ స్వామి రెడ్డి యార్. మిసస్ యం. యస్. క్లబ్ వాలా హెచ్. యం. జగన్నాథం, గార్లు. శ్రీ పురుషోత్తం యస్. కే. శశగోపమొదల్యారు గార్లను కమిటీసభ్యులుగా అధ్యక్షులు నామినేటుచేసిరి.

శ్రీ యం. నారాయణమీనన్ గారు కౌన్సిలుతరఫున యస్ ఐ రైల్వే సలహా సంఘమునకు ప్రతినిధిగా ఎన్నుకోబడిరి.

శ్రీ బి. నారాయణస్వామినాయుడు గారు ఒక అవసర ప్రతిపాదన చేయదలచియున్నారనియూ, అందుకు సభవారు అనుమతింతురా యని డిప్యూటీ ప్రెసిడెంటు గారు ప్రశ్నించిరి. ఈ ప్రతిపాదన హైదరాబాదు సంస్థానంనుంచి బెజవాడ బందరు మున్నగు ఆంధ్రదేశ ప్రాంతాలకు కలుగుచుండే కాంద శీకుల సమస్య గూర్చి ఆలోచించుటకు గావింపబడెను.

డా॥ సుబ్బరాయన్ గారు లేచి అడ్జర్నుమెంటు ప్రతిపాదన సూచించే విషయం కేంద్ర ప్రభుత్వము మదరాసు ప్రభుత్వములకు కూడా తెలిసిన సంగతి సందర్భమే యనియూ, అట్టివిషయం ప్రస్తుత దేశపరిస్థితిలో చర్చించుట తగదు గనుక గౌరవసభ్యుడు ప్రతిపాదనను ఉపసంహరించుకోవలెనని కోరగా శ్రీ బి. నారాయణ స్వామి నాయుడుగారు అందుకు ఒప్పుకొనిరి.

ఆదిత్యన్ పాయింట్ ఆఫ్ ఆర్డర్

ప్రజా పరిషత్తు తయారుచేసే రాజ్యాంగ చట్టపు ముసాయిదాను రాష్ట్రీయ ప్రభుత్వాల అభిప్రాయానికి పంప వీలులేదని ప్రజాపరిషత్తు వారు మదరాసు అసెంబ్లీ స్పీకరుకు యిటీవల తెలియజేసిన కారణము రాజ్యాంగ చట్ట ముసాయిదా యిక్కడికి ప్రజాపరిషత్తువారు రాష్ట్ర శాసనసభల వారి అభిప్రాయానికి పంపవలెనని కోరుటకు డా॥ లక్ష్మణస్వామి మొదలియారు గారు ప్రతిపాదించి యున్న ప్రతిపాదన చర్చకు రావడం నియమవిరుద్ధమగునని యీ విషయమై అధ్యక్షులు నిర్ణయ మియ్యవలెనని కోరిరి.

తీర్మానము ప్రతిపాదించుటకు అధ్యక్షులు అనుమతి యిచ్చియుండుట బట్టి తీర్మానంమీద చర్చ జరుగవచ్చునని డిప్యూటీ ప్రెసిడెంటుగారు నిర్ణయమిచ్చిరి. అటు పైని డా॥ లక్ష్మణస్వామి మొదలియారు తీర్మానంమీద యీ క్రింది చర్చ సాగినది.

ఆర్. సూర్యనారాయణ రావు గారు ఇబ్రహీంగారి ఆక్షేపణ సరియగునని అనిరి.

డా॥ లక్ష్మణస్వామి మొదలియారు గారు మద్రాసు స్పీకరుగారు వ్రాసిన జాబుపై సమాధానమిచ్చుచూ, రాజ్యాంగ ముసాయిదాపై రాష్ట్ర శాసనసభల అభిప్రాయమును పంపమని చెప్పినారనియూ, ఆ రాజ్యాంగ పరిషత్తు ఎంత సర్వ స్వాతంత్ర్యమో ఈ శాసనసభయూ అంత స్వాతంత్ర్య ప్రతిపత్తి గలిగినదేననియూ, ఈ శాసనసభవారు తమ హక్కును నిలపవలెననియూ, అధ్యక్షులు తీర్మానము క్రమమని నిర్ణయించవలెననియూ, రాజ్యాంగపరిషత్తులోని అధికారులు బ్రిటీషు సామ్రాజ్యవాదుల స్థానములో వచ్చినారనియూ, వీరి వైఖరి చూచి వారి సామ్రాజ్యతత్త్వము వీరికి సంక్రమించిన ట్లున్నదనిరి. తమ తీర్మానము నిరుపద్రవమైనప్పుడు పైవారు అట్లువ్రాయుట క్రమముగాదనిరి.

డా॥ సుబ్బరాయన్ గారు వ్యతిరేకించుచూ, రాష్ట్ర ప్రతినిధులు రాజ్యాంగ పరిషత్తులో ఉన్నందున ఇటు రాష్ట్ర శాసనసభల సంప్రదింపు అవసరము లేదనిరి గాని, వేరు కారణము లేదనిరి.

అధ్యక్షస్థానములో నున్న శ్రీ వెంకటస్వామినాయుడు గారు అది సిద్ధాంతమాత్రమే అయినందున, తీర్మానమునందు ప్రమాదకరమైన విషయమేమియు లేనందున తీర్మానము క్రమముగానే ఉన్నదనిరి.

ఎస్. బి. ఆదిత్యన్ గారు తీర్మానము నిచట ప్రతిపాదించుట నిష్ప్రయోజనకరమనియూ, దీనికి తావులేదనియు చెప్పిరి.

ఉప్పి సాహెబు గారు ఈవారు 11 గం లకు సభావేశము కావలసినది 3 గం॥ లకు ప్రతిపక్షమువారికి తెలియకుండా ఎందుకు వాయిదా వేసిరనియు, ఈ సభ 7 గం. ల దాకా జరుగవలసినదేననియు చెప్పిరి.

రెండు శాసనసభలలోను బుధవారము అనధికారకార్యక్రమమునకు నిర్ణయింపబడినదనియూ, క్రిందసభ అనధికారచర్చను గురువారమునకు మార్చుట సభానాయకుల అభిప్రాయమనియూ, అదివరకుపూర్తి కాని పని కొంత జరుపుటకు అసెంబ్లీ ప్రొద్దున్న సమావేశమైనదనియు శ్రీ మాధవమీనన్ గారు చెప్పిరి.

లక్ష్మణస్వామి మొదలియారు గారి ప్రశ్నకు సమాధానముగా అధ్యక్షులు ఈ తీర్మానచర్చ ముందు అనధికారదినమునకు మార్చవచ్చుననిరి.

ఉప్పి సాహెబ్ గారు ప్రభుత్వమువారు అమోఘముగా మర్యాదను పాటించకుండా ఈ సభవారి కాలమును రెండు గంటలసేపు, తగ్గించివేసిరనియూ, ఇది అన్యాయమనియూ చెప్పిరి.

డా॥ రాజన్ గారు ప్రతిపక్షనాయకులను సంప్రదించనందుకు విచారించుచూ, అత్యవసర కార్యమువల్ల అట్లు చేయవలసివచ్చెననియూ, ఇందు అమర్యాదగాని అగౌరవముగాని అపాదించుట పాడిగాదనియూ విన్నవించిరి.

ఇబ్రహీంగారు ఈ తీర్మానము ఆమోదింపబడినను మృతశిశువే అగుననిరి. రాజ్యాంగ పరిషత్తులో జరుగు కార్యక్రమమును సూక్ష్మముగా గాని, స్థూలముగా గాని పరిశీలించిన ఇది బోధపడగలదనిరి. రాజ్యాంగ పరిషత్తువారు తొలుత రాష్ట్ర శాసనసభల సంప్రదింపు నిశ్చయించుకొనియూ, ఇటుల చేయుటకు కారణమేమనిరి. సర్వస్వాతంత్ర్య సంస్థ అయినంత మాత్రమున ఇతర శాసనసభల హక్కుల ఎటుల రద్దుచెయ్యగలరని అడిగిరి. భాషాప్రయుక్తముగా రాష్ట్రముల నిర్మించవలెనని ఈ రాష్ట్రవాసులు కోరుచున్నపుడు రాజ్యాంగపరిషత్తువారి దృష్టి సాకరించవలెననియు, ఏ రాష్ట్రమున కారాష్ట్రమున ప్రత్యేక సమస్యలు ఉండుననియూ, పెద్ద రాష్ట్రములు కూడియున్నపుడు ఆయా ప్రాంతములకు న్యాయము జరుగదనియూ తెలిపిరి. అధిక సంఖ్యాకుల అభిప్రాయముల వారు ఎటుల కోలరాచుచున్నారో అక్కడ ఉన్నవారికే తెలియగలదనిరి. రాష్ట్రములకు శేషాధికారముల నిచ్చెదమని తుదకు కేంద్రము దానికి వ్యతిరేకమైనమేను ఉత్తకొనుట అక్రమము కేంద్రప్రభుత్వము వారి జోక్యముచే రాష్ట్రప్రభుత్వము ఆహార సమస్యను పరిష్కరించలేకున్నదని గ్రంథా చెప్పుచూ ఉండిరి. ఆహారవిషయములోనైన స్వేచ్ఛలేనిచో ఇక రాష్ట్ర స్వాతంత్ర్య మున్నదేమి అనిరి రాష్ట్రానికి కొన్ని స్వతంత్రాధికారాలు లేకపోయినట్లయిన ప్రజోపయోగమైన రీతిని పరిపాలన సాగించుటయును కష్టమేయగుననిరి.

మనరాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మగా మాత్రమే ఉండడం తగదనియూ, అందువల్ల రాజ్యాంగనిర్మాణ విషయంలో ప్రజాపరిషత్తు రాష్ట్ర శాసనసభల అభిప్రాయం తెలియజేయడం చాలా అవసరమనియూ చెప్పిరి. ప్రస్తుత సమయమున దేశంలో కల్లోలస్థితి ఉండుటవల్ల సంపూర్ణ శాంతి చేకూరేవరకు రాజ్యాంగ నిర్మాణకార్యమును వాయిదా వేయవచ్చునని దెలుపుతూ తీర్మానమును బలపరచిరి.

శ్రీ ఆర్. సూర్యనారాయణరావు గారు ప్రసంగిస్తూ ఇండియా యూనియన్, రాజ్యాంగం తయారైనపుడు రాష్ట్రాలకు ఎట్టి అధికారాలుండగలవో, యే విషయాలు రాష్ట్రాధికారం క్రింద రాగలవో, మరే విషయాలు కేంద్రప్రభుత్వానికి ఉండగలవో, మనకు రాజ్యాంగ చట్టపు ముసాయిదావల్ల వివరముగా తెలియకున్నదనియూ గనుక రాజ్యాంగ ముసాయిదా విషయమై రాష్ట్ర శాసనసభల అభిప్రాయం తెలియపరచుటకు తప్పకఅవకాశం యివ్వాలనిరి. అంతటితో కౌన్సిల్ సభ కాలనిర్ణయం లేకుండా వాయిదా వేయబడెను.

మద్రాస్ లెజిస్లేటివ్ కౌన్సిల్

ప్రశ్నోత్తరాలు

చెన్నపురి, సెప్టెంబరు 24: చెన్నరాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల్ ఇవ్వాళ మధ్యాహ్నం అధ్యక్షులు శ్రీ రామకృష్ణంరాజుగారు లేని కారణమున, ఉపాధ్యక్షులైన శ్రీ వెంకటస్వామి నాయుడుగారి అధ్యక్షతను సమావేశమైనది.

కార్యక్రమము ప్రశ్నలతో ప్రారంభమైనది.

శ్రీ బి. నారాయణస్వామి నాయుడు గారు మద్రాస్ శాసన సభలైబ్రరీలోని పుస్తకముల నుగూర్చి అడుగగా డా॥ సుబ్బరాయన్ గారు, ఐక్యరాజ్యసమితి ప్రచురణలన్నియు తెప్పించుచున్నామనియూ, ఈ విషయమై ఐక్యరాజ్య సమితికి వ్రాసితిమనియూ పైగా భారతదేశమునకు సంబంధించిన సాహిత్యమంతయూ తెప్పించబడుచున్నదనియూ, ముఖ్యంగా "లెజిస్లేటివ్ కౌన్సిల్ల రద్దును గూర్చి తెలుపు గ్రంథములు లైబ్రరీలో ఉన్నవనియూ చెప్పిరి.

శ్రీ ఆర్. సూర్యనారాయణరావుగారు బంగాళదుంపలు, చిలకడదుంపల ఒరుగుల తయారుకై ప్రభుత్వమునకు పారీకంపెనీకి జరిగిన కంట్రాక్టు విషయమై ప్రశ్నించిరి.

డా॥ రాజన్ ప్రత్యుత్తర మిచ్చుచూ మార్చి 1946 లో కంట్రాక్టు ప్రారంభమై ఆగస్టు 1946 తో అంతమైనదనిరి. కంపెనీకి రూ 3 లక్షలు వడ్డీలేకుండా ధనము ఇవ్వబడినదనిరి. కంపెనీ యంత్రముల మరమ్మతులకై మొత్తం రూ 15000 ఇవ్వబడినది. ఈ ఒరుగుల విషయమై ప్రభుత్వమునకు-బంగాళదుంపలపై 4 లక్షలు, చిలకడదుంపలపై 16 లక్షలు ఖర్చుఅయినదనిరి.

వేరుశనగనూనె ఎగుమతిపై శ్రీ ఆర్. సూర్యనారాయణరావు గారడిగిన ప్రశ్నకు డా॥ రాజన్ సమాధానం చెప్పుతూ, రాష్ట్రమునుంచి వేరుశనగనూనె ఎగుమతిపై కొన్ని నియమములు నిషేధములు విధించబడినవనిరి. కేంద్రప్రభుత్వపు ఆదేశానుసారం ఎగుమతులు మరియూ వనస్పతికై వేరుశనగ సప్లయ్ చేయుట జరిగినదనిరి.

దత్తమండలముల పారిశ్రామికాభివృద్ధి విషయమై సూర్యనారాయణరావు గారి ప్రశ్నకు జవాబుగా శ్రీ సీతారామరెడ్డి గారు, అందులకొక ప్రత్యేక సంఘము నియమింపబడనున్నదని తెలిపిరి. దత్తమండలపు ఆర్థిక పునర్నిర్మాణసంఘమునుని స్పృతము చేయవలెనని ప్రభుత్వము సంకల్పించుచున్నట్లు మంత్రి గారు తెలిపిరి.

గుడ్డలపంపకము విషయమై శ్రీ సీతారామరెడ్డిగారు ఒకప్రశ్నకు సమాధానంగా త్వరలోనే చేనేత పారిశ్రామికులకు వేతనముల నిర్ణయము జరుగుననియూ, ఆపైన చేనేత వస్త్రముల ధరలు సరసమై, ప్రస్తుతం మిలుగుడ్డలకు, చేనేతగుడ్డలకుగల ధరలభేదం తగ్గుననియు చెప్పిరి. ఇప్పుడు చేనేతగుడ్డ, మిల్లుగుడ్డకన్న 2½ రెట్లు ఎక్కువ ధరలో ఉన్నది; కాని కంట్రోలునచ్చుటతో ఇది కొంతతగ్గును. మిల్లుగుడ్డకన్న రెట్టింపు ధరలోకి దిగవచ్చును. కాని ఈ కంట్రోలు చేనేతకారులకు నష్టమని కొందరనుటచే, కంట్రోలును అమలుపరచుట ఆలశ్యమగుచున్నదనిరి.

శ్రీ జగన్నాథంగారు యస్. యస్. యల్. సి. పాఠ్యగ్రంథములపై ప్రభుత్వమునకు ఎంతలాభము వచ్చుచున్నది; ఆ గ్రంథములధర తగ్గించెదరా అని అడిగిరి.

శ్రీ ఆవినాశలింగంగారు, 1946 లో పరీక్షలపై రూ 63600 ప్రభుత్వమునకు లాభమువచ్చినదనియూ, గ్రంథములపై మద్రాసు యూనివర్సిటీకి రూ 62391, ఆంధ్రాయూనివర్సిటీకి రూ 8736 లాభము వచ్చినదని చెప్పిరి. గ్రంథముల ధర తగ్గించుట యూనివర్సిటీవారు చూడవలసిన విషయము. పరీక్షలలో ఇన్విజిలేటర్లకు భత్యము ఎక్కువచేయువిషయమై ప్రభుత్వము యస్. యస్. యల్. సి. బోర్డువారితో సంప్రదించుచున్నదని మంత్రిగారనిరి.

శ్రీ సూర్యనారాయణ రావు గారు భూమిశిస్తుల విషయమై అడిగినప్రశ్నకు, దీని విషయమై ప్రభుత్వము ఒక సమగ్ర శాసనము చేయనున్నదని తెలిపిరి.

శ్రీ ఎ. బి. శెట్టిగారు హాస్పిటల్సులోని రోగుల కొరకై లైబ్రరీలు లేవనియూ నాటిఅవసరమును గుర్తించిరనియూ శ్రీ సూర్యనారాయణ రావుగారి ప్రశ్నకు సమాధానమిచ్చిరి.

కీ. శే. బ్ర. శ్రీ ముక్కవిల్లి లక్ష్మి నారాయణగారు

యలమంచిలి తాలూకా ఉప్మాక అగ్రహారం కాపురస్తులు శ్రీ ముక్కవిల్లి లక్ష్మినారాయణగారు 81 సం॥ సుఖజీవనము చేసి 317 9-47 మధ్యాహ్నం 3 గం॥లకు స్వకుటుంబ మధ్యమందు, జ్యేష్ఠపుత్రుడు రామలక్ష్మణరావు దక్షిణాంకమున శిరస్సు నుంచి ప్రణవమంత్రము జపించుచు పరమపదించినారు.

అల్లుడు యారంకి వీరభద్రుడు.

టెండరు నోటీసు

పశ్చిమ గోదావరి జిల్లా తణుకు తాలూకా సత్తారామేశ్వర గ్రామములో వేంచేసి యున్న శ్రీ రామేశ్వరస్వామివారి దేవస్థానమునకు సుమారు రు 12,500/-ల కిమ్మతుగల యిటుక, సున్నము వగైరా పనులు చేయవలసియున్నది.

ఈ పనులు కంట్రాక్టు పుచ్చుకోదలచిన వారు అక్టోబరు 15-వ తేదీలోగా ఈ దిగువ సంతకము చేసినవారికి ఆయాపనులు ఏఏ ధరలకు చేయుదురో తెలియపరచుచు, సీలు టెండర్లు పెట్టుకొనవలెను. కావలసిన వివరములు యావత్తు శ్రీ ధర్మకర్తగారి ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

కర్రి సత్తిరెడ్డి అనే
సత్యనారాయణమూర్తి, ట్రస్టీ,
దేవస్థానము ఆఫీసు, సత్తారామేశ్వరము
తణుకు తాలూకా. పశ్చిమగోదావరి జిల్లా.
23-9-47.

ప్రకటన

మద్రాసు, జి. టి. నెం. 3 తాతాముత్తియప్పవీధిలో, వ్యాపారము చేయుచున్న గానుగసిట్టు వర్తకుల ఫరం అయిన మెసర్సు శ్రీనివాస్ అండ్ కంపెనీలో నేను 1.4.1947 నుండి భాగస్థునిగా లేనని యిందుమూలముగా తెలియపరచడమైనది.

వంకా లక్ష్మినారాయణ,
4 వాసర్ మన్ అల్లె, మదరాసు 1

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T. Madras.